నేడు ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలు



- జిల్లాలో రెండు కేంద్రాల్లో పోటీల నిర్వహణ
- జిల్లా కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ మైదానం, బాన్సువాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోటీలు

3

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కామారెడ్డి

16

ఆదివారం 7 జనవరి 2018

శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31.0 । కనిష్ఠం 14.2

ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా జిల్లా

- బీబీపేటలోని కుడెల్లి వాగులో 'ఇసుక తోడేళ్లు'
- అనుమతి గడువు ముగిసినా.. అడ్డగోలుగా తవ్వకాలు
- తుజాల్‌పూర్, మల్కాపూర్, యాడారంలో జోరుగా దందా
- అర్ధరాత్రి వేళ వందలాది టిప్పర్లు, లారీలతో అక్రమ రవాణా
- 'మామూలు'గానే తీసుకుంటున్న ఉన్నతాధికారులు - 2లో



ఇసుక తుపాను!

(... 'కుడెల్లి'ని కమ్మేసెను)

ఇదిగో సాక్ష్యం..



తుజాల్‌పూర్ శివారులోని కుడెల్లి వాగులో జేసీబీతో ఇసుక తవ్వకాలు ఇలా..

జిల్లాలో 'ఇసుక దొంగలు' రెచ్చిపోతున్నారు. 'తుపాను'లా రెచ్చిపోయి బీబీపేట మండలంలోని 'కుడెల్లి' వాగును కమ్మేశారు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలు పెట్టి మరీ ఇసుకను దోచేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి ముగిసినప్పటికీ.. రేయింబవళ్లూ తవ్వేస్తున్నారు. ఒక్క కుడెల్లి వాగు నుంచే కాకుండా జిల్లాలోని దోమకొండ, మాచారెడ్డి, లింగంపేట్, బిచ్కుంద, బాన్సువాడ, బీర్కూర్, ఎల్లారెడ్డి మండలాల్లోని పలు వాగులు, నదుల నుంచి అక్రమార్కులు జోరుగా ఇసుకను దోచుకుంటున్నారు. రాత్రి వేళల్లో.. వందలాది లారీలు, టిప్పర్ల ద్వారా ఇసుకను జిల్లా సరిహద్దులు దాటిస్తూ.. అతి తక్కువ కాలంలోనే ఇసుకాసురులు లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులు మాత్రం చర్యలు తీసుకోరు గాక తీసుకోరు..!!





రాబోయేది కాంగ్రెస్సే..

- 2019లో అధికారంలోకి..
- సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేకి
- అన్ని వర్గాల ఉద్యమం వల్లే తెలంగాణ ఏర్పాటు
- నగర్‌లో టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ - 16లో

నీటి కోసం రైతన్న భగీరథ యత్నం



పోతారంలో బోరు వేస్తున్న దృశ్యం



భవానీపేట్‌లో బోరు వేసిన గుంత

- నాడు గంగను భూమిపైకి రప్పించడానికి భగీరథుడి ప్రయత్నం..
- నేడు పాతాళంలోని గంగను పైకి తెప్పించడానికి రైతన్న తిప్పలు
- భూమిని జల్లెడ పడుతూ నీటి కోసం గాలింపు
- రూ. లక్షలు వెచ్చిస్తున్న రైతులు
- పాత బోర్లు ఎత్తిపోతుండడంతో యాసంగి పంట కోసం బోర్ల తవ్వకం
- మిషన్ కాకతీయ, ప్రాణహిత-చేవెళ్ల పథకం నీరు వచ్చేదెన్నడో?

వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో..

కిష్టాపూర్‌లో ఇసుక క్వారీ బంద్

- 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలతో కదిలిన గ్రామస్థులు
- 'కారేగాం' ఘటనపై ఆందోళన
- ఇసుక క్వారీ నిలిపివేతకు మూకుమ్మడి నిర్ణయం - 2లో



» కుడెల్లి వాగు నుంచి అక్రమంగా తరలుతున్న ఇసుక

ఇసుకాసురులు..

» గడువు ముగిసినా ఆగని తవ్వకాలు
» పట్టించుకోని యంత్రాంగం

కుడెల్లిని కుమ్మేస్తున్నారు!

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి, జనవరి 6 : కామారెడ్డి జిల్లా సరిహద్దు తుజాల్‌పూర్ గ్రామ శివారులో గల కుడెల్లి వాగులో ఇసుకాసురులు ఇసుకను తోడేళ్లలా తవ్వేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జేసీబీలను పెట్టి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి గడువు ముగిసినప్పటికీ కుడెల్లి వాగులో ఇసుక తవ్వకాలు అగడం లేదు. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇసుకను తవ్వుతూ ట్రాక్టర్లు, టిపర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రభుత్వ పనుల పేరిట స్థానికంగా డంపులు చేసి రాత్రికి రాత్రే ఇసుకను వ్యాపారులు పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుడెల్లి వాగులో ఇష్టారీతిన ఇసుక తవ్వకాలు జరుగుతుండడంతో స్థానిక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, పంట పొలాల కోసం వాగులో వేసిన బోరు బావులు వట్టిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కుడెల్లి వాగు నుంచే కాకుండా దోమకొండ, మాచారెడ్డి, లింగంపేట్, బిచ్కుంద, బాన్సువాడ, బీర్కూర్, ఎల్లారెడ్డి మండలాల్లోని పలు వాగులు, నధుల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అధికారులు 'మాములు'గానే తీసుకుంటున్నారు. ఇసుక వ్యాపారులు రాత్రివేళలోనే అధికంగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్‌పూర్ గ్రామ శివారుల్లో జిల్లా సరిహద్దుగా కుడెల్లి వాగు ఉంది. మానేరు ఎగువన ఈ కుడెల్లి వాగులో పెద్ద మొత్తంలోనే ఇసుక మేటలు ఉంటాయి. ఈ కుడెల్లి వాగు బీబీపేట మండలంలోని తుజాల్‌పూర్, మల్కాపూర్, మానేరు గ్రామాల మీదుగా పోతుంటుంది. ఈ వాగు కామారెడ్డి జిల్లా, సిరిసిల్లా సరహద్దుగా ఉంటుంది. ఇటీవల ఈ వాగులో ఇసుక తవ్వకాలు జరుగుతుండడంతో ఇరు జిల్లాల మధ్య గోడవలు తలెత్తాయి. ఈ కుడెల్లి వాగు నుంచి పొద్ద మొత్తంలోనే ఇసుక వ్యాపారులు ఇసుకను తరలిస్తూ దందాను దర్జాగా కొనసాగిస్తున్నారు.

అనుమతి రద్దైనా.. ఆగని తవ్వకాలు..

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్‌పూర్ గ్రామ శివారులో ఉన్న కుడెల్లి వాగులో గత కొన్ని రోజులుగా ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్‌లోని పలు మండలాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికై, కామారెడ్డి పట్టణంలో కొనసాగుతున్న కలెక్టరేట్, పోలీసు భవనాల నిర్మాణానికై ఇసుక కోసం జిల్లా యంత్రాంగం కుడెల్లి వాగులో అనుమతులు ఇచ్చారు. గత 20 రోజులుగా ప్రభుత్వం తరపున ఇసుక తవ్వకాలు చేసి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి, ఇతర పథకాల నిర్మాణాలకు తరలించారు. వాగులో ఇసుక తవ్వేందుకు జిల్లా యంత్రాంగం అనుమతి రద్దైనప్పటికీ ఇసుక తవ్వకాలు మాత్రం అగడం లేదు. ప్రభుత్వ అనుమతులను అదునుగా భావించి తవ్వకాలు జరుపుతున్నారు.



తవ్వేస్తున్నారు..

కుడెల్లి వాగులో ఇసుక వ్యాపారులు నిబంధలకు విరుద్ధంగా జేసీబీలను పెట్టి ఇసుకను తోడుతూ ట్రాక్టర్లు, టిపర్ల ద్వారా తరలిస్తున్నారు. ఎవరైన ఏమైన అడిగితే తమ క్వారీకి అనుమతి ఉందని, ప్రభుత్వ పనులకే ఇసుకను తరలిస్తుమంటూ ఇసుకాసురులు సమాధానమిస్తున్నారు. అదే విధంగా వాగులో పరిహవాక గ్రామాలకు తాగు నీరు అందించేందుకు వేసిన నీటి ట్యాంకులు సైతం ధ్వంసమవడమే కాకుండా పైపులైన్లను ఇష్టం వచ్చినట్లు తిసివేశారు. వాగులో వేసిన చెక్‌డ్యామ్ సైతం ధ్వంసం అయ్యే విధంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ఇలా తుజాల్‌పూర్ శివారు వాగులోనే కాకుండా పక్కనే ఉన్న మల్కార్‌పూర్, మానేరు గ్రామ శివారుల్లోను వాగులో నుంచి విచ్చలవిడిగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. వాగులో నుంచి ట్రాక్టర్ల ఇసుకను గ్రామాల్లోకి తీసుకొచ్చి ఒక చోట డంపులు వేసి ఇక్కడ నుంచి ప్రభుత్వ పనులకు తరలిస్తున్నామంటూ పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక దందాను అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు, రైతులు మండిపడుతున్నారు. జిల్లాలో మాచారెడ్డి, రామారెడ్డి, లింగంపేట, ఎల్లారెడ్డి మండల కేంద్రాల నుంచి వాగులు, చెరువుల నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. ప్రధానంగా బాన్సువాడ, బీర్కూర్, బిచ్కుంద, మండలాల్లోని మంజీరనదిలో నిత్యం వందల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నట్లు స్థానిక గ్రామస్థులు, పేర్కొంటున్నారు.

ఇసుక అక్రమంగా తరలిపోతోంది..



కుడెల్లి వాగు నుంచి ఇసుకను వ్యాపారులు అక్రమంగా తరలిస్తున్నారు. ప్రతీ రోజు వాగులో జేసీబీలను పెట్టి ట్రాక్టర్ల ద్వారా పగలు రాత్రి ఇసుకను తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలిపోతుందని, కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. వాగు నుంచి ఎందుకు ఇసుకను తరలిస్తున్నారని వ్యాపారులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. వాగులో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు చేపట్టడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని పంట పొలాలకై వాగులో వేసిన బోర్లు సైతం వట్టిపోతున్నాయి.

- శంకర్, రైతు, తుజాల్‌పూర్ గ్రామం

సార్లూ.. ఇవీ సాక్ష్యాలు!

కుడెల్లి వాగులో జేసీబీతో ఇసుకను తవ్వుతున్న దృశ్యం



అడ్డగోలు తవ్వకాలతో వాగులోని ఇసుక కుప్పలు ఇలా..





వాగులోని వాటర్ ట్యాంక్ పైప్‌లైన్లు ధ్వంసమైందిలా..

కారేగాం సంఘటన ఎఫెక్ట్..

కిష్టాపూర్ ఇసుక క్వారీ బంద్

బీర్కూర్, జనవరి 6 : ప్రభుత్వ పనుల కోసం, డబుల్ బెడ్ రూంల నిర్మాణాల కోసం గత సంవత్సరం కాలంగా కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామ శివారులోని మంజీరా పరివాహక ప్రాంతం నుంచి ఇసుక తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇస్తున్నారు. ఇదిలా ఉండగా, గత రెండు రోజుల క్రితం పిట్లం మండలం కారేగాం గ్రామంలో వీఆర్‌ఎ సాయిలుపై ఇసుక మాఫీయా ట్రాక్టర్‌తో ఎక్కించి ప్రాణాలను బలిగొన్న సంఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. దీని ప్రభావం కిష్టాపూర్ గ్రామ ప్రజలపై పడింది. శుక్రవారం కిష్టాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అధికారులు గ్రామసభను నిర్వహించారు. అయితే కిష్టాపూర్ శివారులోని మంజీరా నది నుంచి ఇసుక తవ్వకాలకు అనుమతించవద్దని గ్రామస్తులందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మేరకు శనివారం కిష్టాపూర్ ఇసుక క్వారీని గ్రామస్థులందరూ కలిసి బంద్ చేయించారు.

ప్రభుత్వ పనులకే ఇసుక అనుమతులు..

కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ పనులు సైతం జరుగుతున్నాయి. ఈ పనులకు ఇసుక కొరత లేకుండా అధికారులు గత సంవత్సర కాలం నుంచి బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్, బీర్కూర్ మంజీరా పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక తవ్వకాలకు అనుమతులిస్తున్నారు. ఇదిలా ఉండగా, కిష్టాపూర్ శివారులోని మంజీరా పరివాహక ప్రాంతం నుంచి డబుల్ బెడ్ రూం నిర్మాణాలకు సంవత్సర కాలంగా ఇసుక తవ్వకాలకు అనుమతులు కొనసాగిస్తున్నారు. గత ఆరు నెలలుగా డబుల్ బెడ్ రూంల నిర్మాణ పనులు ఊపందుకోవడంతో ఇసుక తవ్వకాలకు అధికారులు పెద్ద ఎత్తున అనుమతులను ఇస్తున్నారు. దీంతో కిష్టాపూర్ క్వారీ నుంచి వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లలో ఇసుక తరలింపు జోరందుకుంది. గత కొంతకాలంగా నిరవధికంగా ప్రతిరోజు వందలాది ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. భూగర్భజలాలు తగ్గిపోతున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లారు. కానీ అభివృద్ధి పనులకు ఇసుక కొరత ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఇసుక అనుమతులు అధికారులు ఇస్తూనే వచ్చారు.

ఇసుక విషయంలో నిలదీతలు..

దోమకొండ మండల సభలో గందరగోళం

దోమకొండ, జనవరి 6 : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశంలో ఇసుక విషయంలో సభ్యుల మధ్య వాగ్వివాదం నెలకొంది. బీబీపేట మండంలోని కుడెల్లి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఈ విషయంలోరెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు. దీంతో అధికార టీఆర్ఎస్ సభ్యులు, కాంగ్రెస్ సభ్యుల మధ్య ప్రతివాదనలు జరగండంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంగు బాల్‌రాజవ్వ అధ్యక్షతన జరిగింది. బీబీపేట ఎంపీటీసీ సభ్యులు భూమాగౌడ్, అంబారిపేట ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డిలు ఇసుక విషయంలో అధికారులను నిలదీసారు. కుడెల్లి వాగు నుండి ఇసుకను తరలిస్తున్నారని, డబుల్ బెడ్‌రూం పేరుతో అమ్ముకుంటున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఈవిషయంలో ఇరు వర్గాలకు మధ్య వాగ్వివాదం నెలకొనగా ఎంపీడీవో శ్రీనివాస్, జేడ్పీటీసీ గంధ్ర మధుసుధన్‌రావు జోక్యం చేసుకుని వారిని సమూదాయించారు. వివిధ శాఖల పని తీరుపై ఆయా శాఖల మండల స్థాయి అధికారులు నివేదికలు చదివి వినిపించారు.

నేడు జిల్లాలో 'ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలు

కామారెడ్డి, జనవరి 6: సంక్రాంతి పండగను పురస్కారించుకొని ప్రతీ సంవత్సరం ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి సరస్వతి శిశుమందిర్ ఆవరణలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పిప్పిరి సుష్మ వెంకటి, ఎస్పీ శ్వేతారెడ్డి, డీఎస్పీ ప్రసన్నరాణి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.3వేల నగదు, తృతీయ బహుమతి రూ.2 వేల నగదు అందజేయడంతో పాటు కన్సులేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం సిరిగాద శంకర్ రచించిన ముగ్గుల పుస్త ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బాన్సువాడలో..

బాన్సువాడ, జనవరి 6: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీ టేస్ట్ ఫార్టనర్ బై గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ ఫార్టనర్ బై డిగ్‌సేల్, హెల్త్ పార్టనర్ అమృత బిందు వారి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ముత్యాల ముగ్గుల పోటీలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు రెండు గంటల పాటు పోటీ నిర్వహించనున్నారు. మహిళలు 9 గంటల లోపు కళాశాల ప్రాంగణానికి విచ్చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలి. అంతే కాకుండా ముగ్గుకు అవసరమయ్యే సామాగ్రిని వెంట తెచ్చుకోవాలి. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా అమృత ఆధిత్య చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున 5 వేల రూపాయల నగదు బహుమతి, రెండో బహుమతిగా నాగులగామ బాల్‌రాజయ్య గుప్త అండ్ కో తరపున 3 వేల రూపాయలు నగదు బహుమతి, మూడో బహుమతిగా అభిషేక్ కిరాణం తరపున 2 వేల రూపాయల నగదు బహుమతిని విజేతలకు అందించనున్నారు. అదే విధంగా ముగ్గల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను కొయ్యగుట్ల పిట్ల శ్రీధర్ (క్లాస్ వన్ కాంట్రాక్టర్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నా యకులు) అందజేయనున్నారు. ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. పూర్తి వివరాలకు 99854 11458, 99089 60456, 96667 67699 కు సంప్రదించగలరు.

ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ నాయకులు

గాంధారి, జనవరి 6 : మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు శనివారం స్థానిక టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పీర్ల మసీదుకు రూ.5 లక్షలు ఎమ్మెల్యే కేటాయించడం జరిగిందని, ప్రహారీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందులో మోహన్ యాదవ్, మహబూబ్ గులాం, మాలిక్, మోషంఖాన్, బందూ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేతో మైనార్టీ నాయకులు

ఉపాధిహామీ ద్వారానే గ్రామాల అభివృద్ధి

- గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

కామారెడ్డి రూరల్, జనవరి 6 : గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అభివృద్ధి అనేది ఉపాధిహామీ పనులతోనే సాధ్యమని, ఇందులో టెక్నికల్ అసిస్టెంట్ల పాత్ర ఎంతో కీలకమని గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని టీఎన్జీవోస్ భవనంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఉపాధి హామీ పథకంతోనే సాధ్యమవుతుందన్నారు. ఉపాధి హామీలోని ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షురాలు మమత, కార్యదర్శి సత్యనారాయణ, ఎంపీడీవోల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్‌రావు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీన్, టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డి, రాజేశ్వర్, శేఖర్‌రావు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

- విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- డీఐఈవో వొడ్డెన్న

మద్నూర్, జనవరి 6: ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని జిల్లా వొకేషన్ అధికారి వడ్డెన్న అధ్యాపకులకు సూచించారు. శనివారం మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని, చదువులో టెన్షన్ పడరాదని సూచించారు. కళాశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు చదువుకోవాలని, అధ్యాపకులు వారికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయనతో పాటు ప్రిన్సిపాల్ హయగ్రీవ్, అధ్యాపకులు గంగాధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్‌కు విద్యార్థుల ఎంపిక..

మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న పది మంది విద్యార్థులు నీట్‌కు ఎంపికైనట్ల ప్రిన్సిపాల్ తెలిపారు. నేషనల్ లెవల్ కోచింగ్‌లో భాగంగా, ఇరు జిల్లాల నుంచి వంద మంది ఎంపిక కావాల్సి ఉండగా, మద్నూర్ కళాశాల నుంచే పది మంది ఎంపిక కావడం ఎంతో సంతృప్తి ఉందన్నారు. మారుమూల గ్రామాల నుంచి నిట్ కోచింగ్‌కు ఎంపికైన విద్యార్థులకు జిల్లా వోకేషనల్ అధికారి వడ్డెన్న అభినందించారు.

జూనియర్ కళాశాల తనిఖీ..



సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో వొడ్డెన్న

జుక్కల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం జిల్లా వోకేషనల్ జిల్లా అధికారి వొడ్డెన్న తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జూనియర్ కళాశాలలో రికార్డులను పరిశీలించారు. ప్రతీ తరగతి గదిని తిరుగుతూ తరగతి గదిలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా లేవా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకునిరావాలని కోరారు. మండలంలో చదువుకునే పదో తరగతి విద్యార్థులను ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే చదువుకోవాలన్నారు. కళాశాలకు అవసరమయ్యే మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు కోసం కృషిచేస్తానన్నారు. ప్రహరీ గోడ కోసం, ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాల కోసం వసతులు కల్పించేందుకుపై అధికారులతో మాట్లాడి కృషిచేస్తానని అన్నారు. ఇందులో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, బిచ్కుంద కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, సంతోష్, వలిందర్, సాయిలు, నాగ్‌రాజ్, సౌజన్య, రాములు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి వినూత్న పథకాలు




మాట్లాడుతున్న ఏడీఏ రత్నకుమారి

రామారెడ్డి జనవరి 6: రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఎన్నో వినూత్న పథకాలు చేపడుతుందని వీటిని రైతులు సద్వినియెగం చేసుకోవాలని ఎల్లారెడ్డి వ్యవసాయశాఖ ఏడీఏ రత్నకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరై మాట్లాడారు. రైతులు మొదటగా భూసార, విత్తన.సాగునిటి నాణ్యత పరీక్షలు చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు విత్తనాలు సబ్సిడీ ద్వారా అందజేసి రైతులతో కొత్త పద్దతులతో వ్యవసాయం చేయించాలన్నారు. ఇందులో జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, వ్యవసాయాధికారి హరీష్‌కుమార్, మండల రైతు కన్వీనర్ నారాయణరెడ్డి, సోసైటి చైర్మన్ దశరత్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఏఈవోలు పాషా, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డి కల్చరల్ జనవరి 6: దోమకోండ మండలంలోని ముత్యంపేట గ్రామంలోని అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామిని భక్తితో పూజిస్తే కోరిన కోరికలు తిరుతాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు గోపాల్‌శర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,800
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,300
వెండి	10 గ్రాములకు	రూ.	400

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా ఏషియన్	.. ఎంసీఏ
దర్శన్	.. హలో

నేడు బ్రాహ్మణ వికాస పరిషత్తు అభినందన సభ

కామారెడ్డి రూరల్, జనవరి 6: నేడు ఉదయం 11 గంటలకు కామారెడ్డి బ్రాహ్మణ వికాస పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా బ్రాహ్మణ సమాఖ్య కార్యవర్గ అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వైద్య కిషన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్షనేత మహ్మద్ అలీషబ్బీర్ హాజరవుతున్నారన్నారు. కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్లా రోడ్డులోని బ్రాహ్మణ వికాస పరిషత్‌లో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

▸▸ వంతెనకు సైడ్‌వాల్ కూలిపోయిన వైనం ▸▸ ఎప్పుడు.. ఏ ప్రమాదం ముంచుకోస్తుందోనని వాహనదారుల భయాందోళన

నాగిరెడ్డిపేట, జనవరి 6: హైదరాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై నాగిరెడ్డి మండల కేంద్ర సమీపంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో సైడ్‌వాళ్లు కూలిపోతున్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఈ రహదారి గుండా బోధన్, బాన్సువాడ, మెదక్ డిపోల ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటు లారీలు, వాహనాలు తదితర వాహనాలు తిరుగుతుంటాయి. బ్రిడ్జి ఇరుకుగా ఉండడమే కాకుండా బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగుతుండడంతో సైడ్‌వాల్ కూలిపోతున్నాయి. గతంలో ఈ బ్రిడి వద్ద ఒక్క లారీ బోల్తా పడగా, మరో సంఘటనలో ఎదురేదురుగా లారీలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. అంతే కాకుండా టూరిస్టు బస్సు కూడా బ్రిడ్జి వద్ద ప్రమాదానికి గురైంది. రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా బ్రిడ్జిని వెడల్పుగా చేయడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. గత రెండు సార్లు సైడ్‌వాల్ కూలిపోవడంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సైడ్‌వాల్‌ను నామమాత్రం నిర్మించి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బ్రిడ్జి సైడ్‌వాల్ కూలీపోయింది. అయిన్నపటికీ అధికారులు పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డు ప్రయాణించే సమయంలో బ్రిడ్జి కిందికి పడితో వాగులో పడి పెద్ద ప్రమాదం జరగకుండా వెంటనే బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు పేర్కొన్నారు.



నాగిరెడ్డిపేట మండలంలో బ్రిడ్జి సైడ్‌వాల్ కూలిపోయిన దృశ్యం

పాడుబడ్డ బావులను వెంటనే పూడ్చివేయాలి

▸▸ ఎంపీడీవో లక్ష్మణ్


బావిని పరిశీలిస్తున్న ఎంపీడీవో

మాచారెడ్డి, జనవరి 6: మాచారెడ్డి మండలంలోని ఇసాయిపేట గ్రామంలో ఇళ్ల మధ్య గల పాడుబడ్డ బావిని ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. కలెక్టర్ అదేశాల మేరకు పాడు బావులను పరిశీలించి సంబంధిత అధికారికి నోటిసు జారీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఇళ్ల మధ్య ప్రమాదకరంగా పాడు బావి ఉండడంతో దానిని పూడ్చివే యాలని బావి యాజమానికి నోటిసు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్ల పంపిణీ


కిట్లను అందజేస్తున్న జడ్పీటీసీ

సదాశివనగర్ రూరల్, జనవరి 6: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు కేసీఆర్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమంపై నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో మాట్లాడారు. జనవరి 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయడానికి కార్యాచరణ చేసుకోవాలని సూచించారు. మండలంలో 3174మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయశివకుమార్, సర్పంచ్ గంగమణి రాజయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీవో చంద్రశేఖర్, వీడీసీ చైర్మన్ భీరయ్య, ఎంపీటీసీ లక్ష్మీభూమాగౌడ్, సూపర్‌వైజర్లు శ్రీనివాస్‌రెడ్డి, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురసుందరి ఆలయంలో సహస్రపారాయణం

కామారెడ్డి కల్చరల్ జనవరి6: పట్టణంలోని ఎన్.జి.వో కాలనిలో గల లలిత త్రిపురసుందరి దేవాలయంలో శనివారం సహస్రనామ పారాయణం, పుష్పార్చన మహ మంగళహారతి, కోలాటాలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ అధ్యక్షుడు బాలయ్య ఆలయ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా తహసీల్దార్ల క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి రూరల్, జనవరి 6: జిల్లా తహసీల్దార్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను కలెక్టర్ సత్యనారాయణ శనివారం ఆవిష్కరించారు. జిల్లాలో రెవెన్యూ ప్రక్షాళన కార్యక్రమాన్ని తహసీల్దార్లందరూ విజయవంతం చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అమీన్‌సింగ్, కార్యదర్శి గోపి, ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కోశాధికారి రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.

'గ్రామాల్లో పారిశుధ్యాన్ని పక్కాగా చేపట్టాలి'

కామారెడ్డి రూరల్, జనవరి 6: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యాన్ని పక్కాగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు. మండలంలోని ఇస్రోజివాడి, టేక్రియాల్, ఉగ్రవాయిగ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో మురుగునీటి వ్యవస్థ, తాగునీటి వ్యవస్థను పక్కాగా నిర్వహించి ప్రజలకు తాగునీరు కలుషితం లేకుండా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలకు షెడ్యూల్ ప్రకారం వెళ్తూ గ్రామాల్లో సమస్యలపై దృష్టి సారించి వెంటనే స్పందించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీల ఆదాయ వ్యవయాలను చదివి వినిపించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. ప్రజలందరూ గ్రామాభివృద్ధికి తోడ్పడేలా సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సభల్లో సర్పంచ్‌లు మానేటి భాగ్యలక్ష్మి, దూలం నారాయణ, అబ్బగోని బాల్‌కిషన్‌గౌడ్, ఉపసర్పంచ్‌లు మోహన్‌రావు, కృష్ణమూర్తి, కా టర్యదర్శులు రామకృష్ణ, రవీందర్‌రావు, నవనీత, ఎంపీటీసీ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వంద శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయడమే లక్ష్యం


డి. రమణ, ఈవోపీఆర్డీ, నాగిరెడ్డిపేట్

ఆంధ్రజ్యోతి: 2017-18 సంవత్సరంలో మండలంలో ఇంటి పన్నుల వసూలు లక్ష్యం ఎంత?

ఈవోపీఆర్డీ: 2017-18 సంవత్సరంలో మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో రూ.31,11,861ల ఇంటి పన్నులు వసూలు చేసేందుకు లక్ష్యం ఉంది.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు మండలంలో ఇంటి పన్నులు ఎన్ని వసూళ్లు చేశారు?

ఈవోపీఆర్డీ: మండలంలో ఇప్పటి వరకు రూ.8,23,129లు వ సూళ్లు చేశాం.

ఆంధ్రజ్యోతి: ఇంటి పన్నుల వసూళ్ల కోసం మండలంలో స్పెషల్ డ్రైవ్ ఎప్పుడు నిర్వహించనున్నారు?

ఈవోపీఆర్డీ: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు వంద శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయడానికి కృషి చేస్తున్నాం. జనవరి 15 నుంచి మండలంఒ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టి, ఇంటి పన్నులు వసూళ్లు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: గత సంవత్సరం మండలంలో ఎన్ని గ్రామం పంచాయతీలు వంద శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేశాయి?

ఈవోపీఆర్డీ: గత సంవత్సరం మండలంలో 15 గ్రామ పంచాయతీ ఉం డగా 11 గ్రామ పంచాయతీలు వంద శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేశాయి.

ఆంధ్రజ్యోతి: గ్రామాలలో పారిశుధ్య పనులు ఎలా నిర్వహిస్తున్నారు?

ఈవోపీఆర్డీ: మండలంలోని చాలా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బంది లేరు. దినసరి కూలీలను పెట్టి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయిస్తున్నాం.

మధ్యాహ్న భోజనం పరిశీలన

మాచారెడ్డి, జనవరి 6: మండలంలోని సోమార్‌పేట్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కామారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ షెక్ అజిజ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న మెను ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వార్డు సభ్యుడు గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, హెచ్‌ఎం నారాయణ, ప్రవీణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.


సహపంక్తి భోజనాలు చేస్తున్న దృశ్యం

24 గంటల కరెంట్ సరఫరా పట్ల రైతుల హర్షం

ఎల్లారెడ్డి టౌన్, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ సరఫరా చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు తీర్మాణాలు చేశారు. రైతుల సంక్షేమం కోసం గతంలో ఏప్రభుత్వం చేపట్టనటువంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు 24గంటల పాటూ కరెంట్ సరఫరా చేసిన ఘనత టీఆర్ఎస్‌దే అని అన్నారు. ఇక మండలంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఒక్కో గ్రామపంచాయితీకి రూ.25లక్షల నిధులను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, కృషి చేసిన ఎమ్మెల్యే ఏనుగు రవీంధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎల్లారెడ్డి గ్రామ పంచాయితీని నగర పంచాయితీగా ఏర్పాటు చేయాలని తీర్మాణాలు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాధర్, జడ్పీటీసీ సామెల్, వైస్‌ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పప్పు వెంకటేశం, నేతలు రాజశేఖర్, ప్యాలాల రాములు, రఫీక్, చిరంజీవులు, సాయాగౌడ్, శఖావత్‌అలీ, గఫర్, నర్సింలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

▸▸ టీఆర్ఎస్ పార్టీ సమావేశంలో పలు తీర్మాణాలు...


మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

▸▸ సదాశివనగర్‌లో..

సదాశివనగర్‌రూరల్: ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లు టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా గొర్రె, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు మర్కంటిభూమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ అధ్యక్షుడు గడీల భాస్కర్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయి కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేవిధంగా మండల కార్యవర్గం కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీ పీ రూపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, రైతు సమన్వయసమితి జిల్లా డైరెక్టర్ సదాశివరెడ్డి, నాయకులు పోలీస్ బాల్‌రెడ్డి, ఇర్షాద్, చాకలి సంగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బంజె శివకుమార్, ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు, సహాయ కార్యదర్శి శంకర్‌రావు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని 49 చెరువులకు రూ.10.59 కోట్ల మంజూరు

కామారెడ్డి, జనవరి6: కామారెడ్డి నియోజకవర్గంలో మిషన్ కాకతీయ 4వ విడత కింద 49 చెరువుల మరమ్మతులకు రూ.10.59 కోట్లు మంజూరైనట్లు శనివారం ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి మండలంలో ఏడు చెరువులకు రూ.67.51 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధుల తో నియోజకవర్గంలోని చెరువుల మరమ్మతులు, అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పనులను వెంటనే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ విప్ తెలిపారు.

‘బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలి’



ధర్నా నిర్వహిస్తున్న బీడీ కార్మికులు

కామారెడ్డి రూరల్, జనవరి6: జిల్లాలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు, ప్యాకర్లు, బట్టీ వాలాలు, ఉద్యోగులకు, చాటన్ తదితర కార్మికులందరికి రూ.వెయ్యి జీవన భృతి అందించాలని కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ఎదుట తెలంగాణ బీడీఅండ్‌సిగార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కొందరికే పింఛన్లు ఇచ్చి మరికొందరిని వదిలేయడం పట్ల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న పేద కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రకాల కార్మికులను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి షరతులు లేని జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు సిద్దిరాములు, నాగభూషణం, రాజు, పురుషోత్తం, జగదీష్, రమేశ్, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

4,22 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన



పనులను పరిశీలిస్తున్న కమిషనర్

కామారెడ్డి, జనవరి 6: జిల్లా కేంద్రంలో శనివారం 4,22 వార్డుల్లో సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి సానిటేషన్ పనులను పరిశీలించారు. పబ్లిక్‌టాయిలేట్ నిర్మాణాలను పరిశీలించారు. జేసీబీలతో చెత్తను తొలగించారు. ప్రతీ రోజు రెండు వార్డుల్లో ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌ను చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది పర్వేజ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జిల్లా గాండ్ల తేలికుల సంఘ ఎన్నికలు

సదాశివనగర్ రూరల్, జనవరి 6: నేడు బిచ్కుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాండ్ల తేలికుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్వాయి సాయిలు తెలిపారు.

మీకోసం!!

పాత చీరలే పంటకు రక్ష

▸ అడవిపందుల నుంచి పంటను రక్షించేందుకు కంచెగా ఏర్పాటు



గొల్లపల్లి శివారులో పంట రక్షణకు కట్టిన చీరలు

రామారెడ్డి, జనవరి 6: రామారెడ్డి మండలంలోని గొల్లపల్లి శివారులో మొక్కజొన్న పంటలకు రైతులు పాత చీరలే రక్షణ కవచంగా ఏర్పాటు చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. పాత రోజుల్లో రైతులు పందులు, పశువులు, మేకలు, జంతవులు లాంటి నుంచి రక్షించుకోవడానికి ముళ్ల కంచేలు, చెట్ల పొదలు పంట చుట్టు ఏర్పాటు చేస్తుండే వారు. నేడు దానికి ప్రత్యమ్నయంగా పంటల చుట్టు పాత చీరలే కంచేలుగా ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల అడవి పందులు, జంతువులు బెదిరిపోయి పంటలను నాశనం చేయకుండా ఉపయోగపడుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. పంట చేనుకు చీరలు చుట్టు కంచేలాగా ఉపయోగించడంతో దూరం నుంచి వచ్చే పందులు, పశువులు, జంతువులు చూసి అటువైపుగా రావడం లేదని రైతులు తెలిపారు. దీంతో రైతులకు కంచే ఏర్పాటు చేసే ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. మండలంలో ఎక్కువ రైతులు పంటల చుట్టు పాత చీరలే కంచేలా ఏర్పాటు చేయడానికి అసక్తి చూపుతున్నారు.

‘దోషులను కఠినంగా శిక్షించాలి’



తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న వీఆర్‌ఏలు

మాచారెడ్డి జనవరి6: పిట్లం మండలంలోని కోరేగావు గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ గుద్దడంతో చనిపోయిన వీఆర్‌ఏ సాయిలు కుటుంబానికి మాచారెడ్డి వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో ప్రగడ సంతాపం ప్రకటించారు. వీఆర్‌ఏ సాయిలు మృతికి కారులైన దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసును తప్పుదొవ్వ పట్టించడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మృతిడి ఆత్మ శాంతి కలుగాలని కోరుతూ రెండు నిమిషాల పాటుమౌనం పాటించారు. అనంతరం తహసీల్దార్ శ్యామలకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘ ప్రధాన కార్యదర్శి సడేంకుమార్, సత్యం, స్వామి, సతీష్, రవలి, రమ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

‘తాగునీటి సమస్య లేకుండా చూడాలి’

తాడ్వాయి, జనవరి6: గ్రామాల్లో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని డీపీవో రాములు కోరారు. మండలంలోని దేమికలాన్ గ్రామసభలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని, కార్యవర్గ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పకడ్బందిగా గ్రామసభలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, ఉప సర్పంచ్ రఘుపతిరెడ్డి, ఈవోఆర్డీ నారాయణ, కార్యదర్శి ముజాప్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో పాల్గొన్న అధికారులు

ఇంటర్వ్యూ

గ్రామాల్లో నట్టల నివారణ మందులను పంపిణీ చేశాం



మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షుడు, గొల్లకుర్మల సహకార సంఘం, రామారెడ్డి

ఆంధ్రజ్యోతి: గొర్రె, మేకలను సీజనల్ వ్యాధుల నుంచి ఎలా కాపాడుతున్నారు?

అధ్యక్షుడు: గొల్లకుర్మలు గొర్రె, మేకలను సీజనల్ వ్యాధుల నుంచి రక్షించేందుకు సంచార పశువైద్య శిబిరాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నాం. అలాగే గొర్రెలకు, మేకలకు టీకాలు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో సబ్సిడి కింద ఎన్ని గొర్రెలు ఎన్ని యూనిట్లు వచ్చాయి?

అధ్యక్షుడు: మండలంలో 380 యూనిట్లు సబ్సిడి కింద పంపిణీ చేశాం. ఒక్కో సహకర సంఘానికి 840 గొర్రెలను పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి: గొర్రెల మేకల సంఘాలకు ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు?

అధ్యక్షుడు: మండలంలో 11 సహకర సంఘాలకు సీజనల్ వ్యాధులైన గుండె జబ్బు, గాలికుంటు వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ నట్టల నివారణ మందులు పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో గొల్లకుర్మ సంఘాలు ఎన్ని ఉన్నాయి?

అధ్యక్షుడు: మండలంలో 10 గ్రామ పంచాయితీలకు 11 గొల్లకుర్మ సంఘాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో గొర్రెల, మేకలు సంఘాలు ఎన్ని ఉన్నాయి?

అధ్యక్షుడు: మండలంలో 11 గ్రామ పంచాయతీలకు 11 గొర్రెల, మేకల సంఘాలు ఉన్నాయి.

హనుమాన్ ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

కామారెడ్డి కల్చరల్, జనవరి 06: పట్టణంలోని పంచముఖి హనుమాన్, ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో గబ్బుల బాలయ్య, ఆలయ చైర్మెన్ గైనిశ్రీనివాస్‌గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అనిల్, రాజేష్, బల్‌రాం, వేదశ్రీ అర్చకులు,శ్రీనివాస్ శర్మ తదితరులున్నారు.



అన్నదానాన్ని స్వీకరిస్తున్న భక్తులు

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

▸ జడ్పీటీసీ నంద రమేష్ ▸ ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్ల పనితీరుపై అసహనం

భిక్కనూరు, జనవరి 6: విద్యార్థులందరికీ తగిన సౌకర్యాలను కల్పించాలని జడ్పీటీసీ నందరమేష్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం ఆయన మండలంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని గురుకుల పాఠశాలను పరిశీలించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో ఇంతా అధ్వానమా, ప్రభుత్వం గురుకుల పాఠశాలల అభివృద్ధికి చాలా ఖర్చు చేస్తున్న ఇన్ని సమస్యలా, ఇవి మరుగుదొడ్లేనే, విద్యార్థులకు బోజన సమయంలో తాగునీరు ఇవ్వరా, పెరుగు ఎందుకు ఇవ్వడం లేదు, అంటూ ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ నర్సింహారెడ్డి, ఏఎంసీ చెర్మన్ బాణాల అమృతారెడ్డితో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను, పాఠశాలలోని మరుగుదొడ్లు, వంటశాల, వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి ట్యాంకు పాకురుతో ఉండటం, మరుగుదొడ్లు అధ్వానంగా ఉండటం, పాఠశాల ఆవరణలోననే విద్యార్థులు బహిర్భూమికి వెళ్లడం పట్ల ఉపాధ్యాయులపై జడ్పీటీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సరిగ్గా విధులు నిర్వహించరకపోవడంతోనే పాఠశాలలో ఇన్ని సమస్యలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ విలేకరులతో మాట్లాడుతూ బోజన సమయంలో విద్యార్థులకు మినరల్ వాటర్ ఇవ్వడం లేదని దీంతో విద్యార్థులు కుళాయి నీటినే తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనన్నట్లు వివరించారు. ఇకనైనా గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తీరును మార్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధాయులు పాల్గొన్నారు.



పరిసరాలను పరిశీలిస్తున్న నాయకులు

ఎస్ఎంసీ కమిటీలు బాధ్యతగా పని చేయాలి

▸ ఎంఈవో రామస్వామి

తాడ్వాయి, జనవరి6: పాఠశాలలో నియమించబడిన ఎస్ఎంసీ కమిటీలు బాధ్యతయుతంగా పనిచేయాలని తాడ్వాయి ఎంఈవో రామస్వామి తెలిపారు. తాడ్వాయి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించి ఎస్ఎంసీ కమిటీల పాలకవర్గ సభ్యులు ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్ఎంసీ కమిటీ చైర్మన్లు, సభ్యులు ప్రతీ రోజు పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఏమైన సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యుదాఘాతంతో రైతు మృతి

బీబీపేట, జనవరి 6: మండలంలోని కోనాపూర్ గ్రామంలో శనివారం విద్యుదాఘాతం జరిగి రైతు మృతి చెందాడని ఎస్ఐ నరేందర్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కోణాపూర్ గ్రామానికి చెందిన చెప్యాల శ్రీనివాస్ శనివారం ఉదయం పది గంటల సమయంలో వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పొలం పనులు నిర్వహిస్తుండగా తన వ్యవసాయ భూమి పక్కనే ఉన్న సొంత పెద్దనాన్న పెద్ద పాపయ్య వ్యవసాయ భూమిలో కరెంట్ సర్వీస్ వైరు తెగిపోయిన విషయం గమనించి, సరిచేసేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం జరిగింది. విద్యుదాఘాతానికి గురైన ఆయనను చికిత్స నిమిత్తం హుటాహుటిన కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చెప్యాల శ్రీనివాస్ మృతి చెందాడు. ఈయనకు భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు నిహారిక(5) వర్షిణి(3), కుమారుడు హర్షవర్ధన్ (5నెలలు) ఉన్నట్లు పోలీసులు తెలిపారు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తలించామని ఎస్ఐ నరేందర్ వివరించారు.

గుండెపోటుతో నిజాం షుగర్స్ కార్మికురాలి మృతి

» లేఆఫ్ కారణంగానే ఈ దుస్థితియని ఆందోళన » సబ్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ధర్నా


సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాలు


మృతురాలు రాజ్యలక్ష్మి


తహసీల్దార్ వాహనాన్ని అడ్డుకున్న బాధిత కుటుంబసభ్యులు

బోధన్, జనవరి 6: బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌కు చెందిన నిజాం షుగర్స్ కార్మికురాలు రాజ్యలక్ష్మి శనివారం గుండెపోటుతో మృతి చెందారు. లేఆఫ్ కారణంగా కార్మికురాలి కుటుంబం రోడ్డున పడి మనస్థాపంతో గుండెపోటుకు గురైందని, లేఆఫ్ ప్రాణం తీసిందని కుటుంబసభ్యులు, నిజాం షుగర్స్ రక్షణ కమిటీ, ప్రజా సంఘాలు ఆందోళనకు దిగాయి. సంబంధిత కుటుంబానికి న్యాయం చేయాలని సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టాయి. వివరాల్లోకి వెళితే, శక్కర్‌నగర్ ఎల్ఆర్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న రాజ్యలక్ష్మి నిజాం షుగర్స్ కర్మాగారంలో స్వీపరుగా పనిచేస్తుంది. లే ఆఫ్ కారణంగా ఉద్యోగం పోవడంతో పాటు వేతనాలు లేకపోవడంతో ఆమె కుటుంబం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. కుటుంబ పోషణ భారంగా మారి రాజ్యలక్ష్మికి గుండెపోటు వచ్చిందని కుటుంబసభ్యులు తెలిపారు. కర్మాగారంలో ఉన్న ఉద్యోగం పోవడం, ఎలాంటి బెనిఫిట్స్ రాకపోవడం, కనీస వేతనాలు లేకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని కుటుంబసభ్యులు వాపోయారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న నిజాం షుగర్స్ రక్షణ కమిటీ సభ్యులు, కార్మికులు, ప్రజా సంఘాలు పెద్దఎత్తున సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చి, కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి, ప్రైవేటు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ వైఖరి కారణంగానే కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని మండిపడ్డారు. మృతురాలి కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ అనురాగ్ జయంత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళనా కార్యాక్రమంలో నిజాం షుగర్స్ రక్షణ కమిటీ సభ్యులు మల్లేష్, షేక్‌బాబు, ఉపేందర్, రవిశంకర్‌గౌడ్, శ్రీనివాస్, బీజేపీ నాయకులు అడ్లూరి శ్రీనివాస్, రామరాజు, పీడీఎస్‌యూ నాయకులు శ్రీనివాస్, గౌతమ్‌కుమార్, నవీన్, రాజ్‌కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

తహసీల్దార్ వాహనం అడ్డగింత

నిజాం షుగర్స్ కార్మికురాలు గుండెపోటుతో మృతిచెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించి, వివరాలు తెలుసుకునేందుకు వచ్చిన తహసీల్దార్ గంగాధర్‌ను కుటుంబసభ్యులు, స్థానికులు అడ్డుకున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన తహసీల్దార్ ఎలాంటి హామీ ఇవ్వకుండా, మృతురాలి కుటుంబానికి న్యాయం చేయకుండా వెళ్లడాన్ని తప్పుపట్టారు. స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ వాహనం ఎదుట బైఠాయించారు. తహసీల్దార్ వాహనాన్ని అడ్డుకుని నినాదాలు చేశారు.

రైతులకు కుచ్చుటోపీ పెట్టిన ధాన్యం వ్యాపారి

» రూ.50లక్షల ధాన్యం కొనుగోలు చేసి పరార్ » ఐపీ పెట్టి రైతులకు కోర్టు ద్వారా నోటీసులు

నవీపేట/రెంజల్, జనవరి 6: ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తే చివరికి చేతికొచ్చిన ధాన్యాన్ని వ్యాపారి కొనుగోలు చేసి, మోసం చేయడంతో నవీపేట, రెంజల్, మాక్లూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలావున్నాయి. గత ఖరీఫ్ పంటకు సంబంధించి రెంజల్ మండల కేంద్రానికి చెందిన ధాన్యం వ్యాపారి అమ్రాద్‌యోగేష్ మూడు మండలాలకు చెందిన రైతుల వద్ద సుమారు 50లక్షల రూపాయల ధాన్యం కొనుగోలు చేసి ఉడాయించాడు. ఇందులో నవీపట మండలం జన్నేపల్లి పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన రైతు చల్లా కృష్ణారెడ్డి సుమారు తొమ్మిదొందల సంచుల ధాన్యాన్ని వ్యాపారికి ఇచ్చారు. అతనికి వ్యాపారి పది లక్షల 66వేల రూపాయలు చెల్లించాల్సివుండగా ఇవ్వలేదు. ధాన్యం డబ్బులు చెల్లించాలని రైతు వ్యాపారిని కోరగా, నేడు, రేపు అని చెబుతూనే, ఒక్క రూపాయి ఇవ్వకుండా


ఐపీ నోటీసులను చూపిస్తున్న రైతులు

వ్యాపారి పరారయ్యాడు. అలాగే జన్నేపల్లికి చెందిన పాతూరి కృష్ణకు 2.31 లక్షలు. పాండురంగారావుకు 60వేలు, అనంత్‌రావుకు 80 వేలు, ఇలా ఒక్క నవీపేట మండలంలోనే సుమారు 25 లక్షల రూపాయల వరకు ధాన్యం డబ్బులు రైతులకు చెల్లించాల్సివుంది. ఇలా నవీపేట రెంజల్, మాక్లూర్ మండలాలకు చెందిన రైతుల వద్ద కూడా ధాన్యం కొనుగోలుచేసి సదరు వ్యాపారి డబ్బులు చెల్లించకుండా ఉడాయించాడని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. ఇదిలావుండగా, సదరు వ్యాపారి ఐపీ పెట్టినట్లు కోర్టు నుంచి శనివారం రైతులకు తపాలా శాఖ ద్వారా తాఖీదులు అందటంతో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌కు చెందిన చల్లా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఈ ఖరీఫ్‌లో తాను 16లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పంటను సాగుచేయగా, దోమపోటు కారణంగా కేవలం పది లక్షల 66వేల రూపాయల పంట మాత్రమే పండిందని, ఈ పంటను ధాన్యం వ్యాపారికి అప్పగిస్తే చివరికి ఒక్క రూపాయి అందక కోర్టు ద్వారా ఐపీ నోటీసులు అందాయని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు వ్యాపారి డబ్బులు చెల్లించకుంటే ఆత్మహత్యే శరణ్యమని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ధాన్యం వ్యాపారిపై తాము నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశామని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

ఎలుగుబంటి దాడిలో పలువురికి గాయాలు

గాంధారి, జనవరి 6: మండలంలోని లొంకతండా, జెమినీ తండాలో శనివారం జరిగిన ఎలుగుబంటి దాడిలో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. జెమినీ తండాలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న ముగ్గురు మహిళలపై ఎలుగుబంటి దాడి చేసింది. అక్కడినుంచి లొంక తండాలో మరో మహిళపై దాడి చేసి గాయపర్చింది. జెమినీ తండాలోని సునీత, శిరీష, జ్యోతి, లొంక తండాలో సంగీత అనే మహిళలపై దాడి చేసి, గాయపర్చడంతో గమనించిన తండావాసులు ఒక్కసారిగా రావడంతో ఎలుగుబంటి పారిపోయింది. తీవ్ర గాయాలపాలైన నలుగురు మహిళలను ఓ ప్రైవేట్ వాహనంలో గాంధారిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.


చికిత్స పొందుతున్న మహిళ

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కోటగిరి, జనవరి 6: మండలంలోని జల్లాపల్లిలో శనివారం పేకాట కేంద్రంపై దాడిచేసినట్లు ఎస్ఐ రాజ్‌భరత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి వద్దనుంచి 4,080 రూపాయల నగదును స్వాధీనం చేసుకుని, ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేశామన్నారు.

చిట్టాపూర్‌లో మత్స్యకార కుటుంబాల గ్రామ బహిష్కరణ


ఫిర్యాదు చేసేందుకు తరలివచ్చిన మత్సకారులు

బాల్కొండ, జనవరి 6: నిబంధనల ప్రకారం చేపలను విక్రయించడం లేదని గ్రామాభివృద్ధి కమిటీ 70 మత్సకార కుటుంబాలకు గ్రామ బహిష్కరణ విధించిన సంఘటన బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మత్సకారులు తెలిపిన వివరాల ప్రకారం గత ఆరు నెలలుగా గ్రామాభివృద్ధికి సంవత్సరానికి క్వింటాలున్నర చేపలు ఇవ్వడంగానీ, గ్రామంలో తొంభై రూపాయలకే చేపలను విక్రయించాలని కమిటీ హుకుం జారీ చేసింది. దీనిని నిరాకరించిన మత్స్యకారులు చుట్టుపక్కల గ్రామాల మాదిరిగా తాము 140 రూపాయలకే విక్రయిస్తామని తేల్చి చెప్పారు. గ్రామాభివృద్ధి కమిటీ నిబంధనతో తమకు తీవ్ర నష్టం జరుగుతుందని బదులిచ్చారు. దీంతో శుక్రవారం నుంచి గ్రామాభివృద్ధి కమిటీ 70 మత్స్యకార కుటుంబాలపై బహిష్కరణ వేటువేసింది. మత్సకారులకు చెందిన వ్యవసాయ పొలాలు, దుకాణాలకు వెళ్లవద్దని, వారికి చెందిన ట్రాక్టర్‌తో పనిచేయించవద్దని హుకుం జారీ చేశారు. గత కొంత కాలంగా వీడీసీల ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతోందని పలువురు మండిపడుతున్నారు. ఈ విషయమై మత్స్యకారులు శనివారం పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చి గ్రామాభివృద్ధి కమిటీపై ఫిర్యాదు చేశారు.

డిగ్రీ విద్యార్థిని అదృశ్యం

మెండోర, జనవరి 6: నిర్మల్ వశిష్ట కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీ) తృతీయ సంవత్సరం చదువుతున్న మండలంలోని పోచంపాడ్ గ్రామానికి చెందిన సుంకరి స్రవంతి (26) అదృశ్యమైనట్టు మెండోర ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. విద్యార్థిని గత నెల 30న ఉదయం పది గంటలకు ఇంటి నుంచి కా లేజీకి వెళ్లి, నేటివరకు ఇం టికి రాలేదని, ఆమె తల్లి ల క్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చే స్తున్నట్లు వివరించారు.

'రజకులను దూషించిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి'

బోధన్, జనవరి 6: రజకులను దూషించి, దుర్భాషలాడిన టీఆర్ఎస్ నేత అశోక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని రజక కులస్థులు శనివారం బోధన్ సీఐ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. రజక కులస్థుల పట్ల చిన్నచూపుతో మాట్లడడంతోపాటు ఫోన్‌లో దుర్భాషలాడడంతోపాటు, బెదిరింపులకు పాల్పడ్డారని, ఆయనపై కేసు నమోదు చేసి, చర్య తీసుకోవాలని కోరారు. ఫిర్యాదుచేసినవారిలో బోధన్ మండల, పట్టణ రజక కులస్థులు ఉన్నారు.


సీఐకి ఫిర్యాదు చేస్తున్న రజక కులస్థులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్స్, పెట్టుబడుల్లో నిదానం అవసరం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, ఉన్నతాధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్స్, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నిజామాబాద్ కలెక్టర్‌గా రామ్మోహన్‌రావు బాధ్యతల స్వీకరణ

» సమష్టిగా ముందుకు వెళ్లాలని పిలుపు » కలెక్టరేట్‌లోని కార్యాలయాల పరిశీలన



నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్



సిబ్బంది వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ రామ్మోహన్‌రావు

నిజామాబాద్ అర్బన్, జనవరి 6: జిల్లా నూతన కలెక్టర్‌గా ఎం.రామ్మోహన్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి నుంచి కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన డాక్టర్ యోగితారాణాను గతేడాది ఆగస్టు 16న ప్రభుత్వం హైదరాబాద్‌కు బదిలీ చేయడంతో అప్పటినుంచి సంయుక్త కలెక్టర్ రవీందర్‌రెడ్డి ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుమారు ఐదు నెలలుగా రెగ్యులర్ కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రభుత్వం ఈ నెల 2న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న ఎం.రామ్మోహన్‌రావ్‌ను ఇక్కడ నియమించింది.

జిల్లా కలెక్టర్‌గా ఎం.రామ్మోహన్‌రావు ఉదయం 11.15 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు స్వాగతం పలికారు. కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని, అందరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులు, సిబ్బంది సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేద్దామన్నారు. జిల్లాకు చెడ్డపేరు తీసుకురాకుండా, ప్రభుత్వం ఆశించిన రీతిలో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి కృషిచేయాలని అధికారులను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఇన్‌చార్జి డీఆర్వో వినోద్‌కుమార్, హార్టికల్చర్ డీడీ సునంద, డీఈవో నాంపల్లి రాజేష్, ఆర్ అండ్ బీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈలు, సీపీవో, డీఎంహెచ్‌వో వెంకట్, జేడీఏ, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు. ఇదిలావుండగా, కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌రావును ఇటీవల నూతనంగా బోధన్ సబ్ కలెక్టర్‌గా నియమితులైన యువ ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

తొలిరోజే బిజీ బిజీ..

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌రావు తొలిరోజు బిజీబిజీగా గడిపారు. ఉదయం బాధ్యతలు స్వీకరించినప్పటినుంచి రాత్రి వరకు వివిధ సమీక్షలు జరిపారు. కలెక్టరేట్‌లో వివిధ కార్యాలయాలను పరిశీలించిన ఆయన ఇక్కడ సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న సిబ్బంది వివరాలను జేసీని అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ కాలంగా పనిచేస్తున్న సిబ్బంది ఒకే సెక్షన్ నిర్వహిస్తున్నారా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారులు తనను కలిసే సమయంలో అధికారి పేరు, హోదా చెప్పాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ, రెవెన్యూ సర్వే, అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రశ్నించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారులను సూచించారు. అంటువ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసీఆర్ కిట్, ఇమ్యునైజేషన్ ప్రక్రియతోపాటు పీహెచ్‌సీల పనితీరును సమీక్షించారు. నిజామాబాద్ నగరం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించారు. చెత్తసేకరణ, సానిటేషన్, ఇతర అంశాలను సమీక్షించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పూర్తయిన వెంటనే వార్డులవారీగా ప్రధాన రోడ్ల మరమ్మతులు చేసి, వేగవంతంగా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగర అభివృద్ధికి రెండేళ్లలో రెండొందల కోట్లు మంజూరైనట్లు, అమృత పథకానికి నగరం ఎంపికైనట్లు కమిషనర్ వివరించారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా చేపట్టిన రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాలో ఎన్ని రోడ్లు మంజూరయ్యాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో వచ్చిన విన్నపాలు, పరిష్కార పద్ధతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్‌తో ఆయన మాట్లాడారు. ప్రజల వ్యక్తిగత, సామాజిక సమస్యలు విన్నవిస్తున్నందున, వాటి పరిష్కారం ఎన్ని రోజుల్లో అవుతుందో తెలుసుకున్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారంపై వివిధ శాఖల పనితీరును ఆయన పరిశీలించారు. వచ్చిన దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులకు టెలిఫోన్ మెసేజ్ వెళ్లే విధంగా వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భగా డీఆర్వో కార్యాలయం వద్ద టోల్‌ఫ్రీ సెంటర్, ప్రగతిభవన్, వీడియో కాన్ఫరెన్స్ హాల్, ఎన్ఐసీ కేంద్రం తదితర కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే కలెక్టర్ బిజీబిజీగా గడుపుతూ అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టించారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సన్నద్ధం

» ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం » పకడ్బందీగా నిర్వహణకు చర్యలు

» కామారెడ్డి జిల్లాలో హాజరు కానున్న 5002 మంది సైన్స్ విద్యార్థులు

ఎల్లారెడ్డి టౌన్, జనవరి 6: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్‌కు విద్యార్థులు సన్నద్ధమవుతుండగా అధికారులు అన్ని ఏర్పాట్లుచేస్తున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాల్సివుండగా, ఇప్పటికే ప్రయోగశాలలు, రసాయనాలు, పరికరాలు అందుబాటులో ఉన్న కళాశాలలను ఎంపికచేసి ఇంటర్మీడియట్ బోర్డుకు నివేదించారు. అయితే ప్రయోగ పరీక్షలకు సంబంధించి అన్ని సౌకర్యాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో మాత్రం పరికరాలు, వసతుల లేమితోపాటు ప్రయోగవిద్యను బోధించడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కాగా, పరీక్షలను నిఘా నీడలో నిర్వహించనున్నారు.

ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు

ఫిబ్రవరి ఒకటో తేదీనుంచి జిల్లావ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రోజుకు రెండు దఫాలుగా ప్రయోగ పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి పన్నెండు గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఇప్పటికే పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సెంటర్ల నిర్వహణపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపించారు. ప్రయోగ పరీక్షల కోసం ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సిలబస్ పూర్తయినప్పటికీ, కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్యాలు మాత్రం ప్రయోగాల ఖర్చు విషయంలో కాస్త వెనకబడివున్నట్లు సమాచారం.

పకడ్బందీగా నిర్వహణకు చర్యలు

జిల్లాలో ప్రారంభంకానున్న ప్రయోగ పరీక్షలను జిల్లా యంత్రాంగం పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తోంది. ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు ఇప్పటికే తీసుకుంటున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొన్ని ఇబ్బందులున్నప్పటికీ ప్రైవేట్ కళాశాలల్లో మాత్రం కొద్దివరకు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడే అవకాశాలున్నట్లు ఆరోపణలు ఇదివరకు వినిపించాయి. దీంతో వీటిపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిసింది. పరీక్షల సమయంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు ప్రత్యేకంగా పరీక్షల నిర్వహణ సభ్యులు, హైపవర్ కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేయనున్నారు. వీటితోపాటు ప్రభుత్వ కళాశాలకు చెందిన ప్రిన్సిపాళ్లు, అనుభవమున్న అధ్యాపకులను ఏర్పాటుచేయనున్నారు.

హాజరుకానున్న 5,002 మంది విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా 16 ప్రభుత్వ కళాశాలు, 21 ప్రైవేట్ కళాశాలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ఎంపీసీ, బైపీసీ సైన్స్ గ్రూపులకు చెందిన ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 5,002 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో 4,472 మంది సైన్స్ విద్యార్థులు, 530 మంది వొకేషనల్ విద్యార్థులున్నారు. ప్రయోగ పరీక్షల నిర్వహణ కోసం 28 థియరీ కేంద్రాలు, 35 నుంచి 40 వరకు సెంటర్లను ఏర్పాటుచేయనున్నారు. ఇందులో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలు, ఒక ఎయిడెడ్ కళాశాల, రెండు మోడల్ కళాశాలలు, ఏడు ఎస్సీ, రెండు ఎస్టీ పాఠశాలలు, జిల్లా కేంద్రంలోని కర్షక్ బీఎడ్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీజీ సెంటర్, ఆరు ప్రైవేట్ కళాశాలలను ఎంపికచేశారు.



పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తాం

ఇంటర్మీడియట్ సీనియర్ సైన్స్ విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్న ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా వసతులు కల్పించనున్నాం. ప్రయోగ పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహిస్తాం.

- నాగరాజు, జిల్లా నోడల్ అధికారి

సాగునీటి కోసం భగీరథ యత్నం

» పాతాళగంగను పైకి తెచ్చేందుకు రైతుల తిప్పలు » భూమిని జల్లెడ పడుతూ నీటి కోసం గాలింపు » పాత బోర్లు ఎత్తిపోతుండడంతో యాసంగి పంట కోసం బోర్ల తవ్వకం » మిషన్ కాకతీయ, ప్రాణహిత-చేవెళ్ల పథకం నీరు వచ్చేదెన్నడో...


పోతారంలో బోరు వేస్తున్న దృశ్యం

మాచారెడ్డి, జనవరి 6 : నాడు గంగను భూమి పైకి తీసుకురావడానికి భగీరథుడు ఎన్నో ప్రయత్నాలు చేయగా, నేడు పాతాళంలో ఉన్న గంగను భువిపైకి తేవడానికి రైతన్న భూమిని జల్లెడ పడుతున్నాడు. లక్షల రూపాయలు వెచ్చించి బోర్లు వేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. వర్షాకాలంలో వేసిన పంటలకు అకాల వర్షాలతో పాటు దోమపోటు రోగాలు, తెగుళ్ల సోకి పంట దిగుబడులు తగ్గిపోయి రైతన్న పడరాని పాట్లు పడ్డాడు. దీనికి తోడు ప్రస్తుతం బోరుబావుల్లోని నీరు ఎత్తిపోతుండడంతో యాసంగి పంటలు వేద్దామంటే నీరు లేకపోవడంతో ఎలాగైనా సాగునీటిని తీసుకురావడానికి అప్పులు చేసి బోర్లు వేస్తున్నారు. మెట్ట ప్రాంతం రైతులు మెట్ట భూముల్లో పంటలు పండించాలంటే వర్షధారం పైన ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో మెట్ట భూముల్లో రైతులు తమకున్న భూముల్లో పంటలను పండించేందుకు లక్షల రూపాయలను వెచ్చించి బోరు బావులను తవ్విస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రైతుల పంట పొలాలను సస్యశ్యామలం చేయడానికి ఉద్దేశించిన ప్రాణహిత-చేవేళ్ల, మిషన్ కాకతీయ పథకాలు ఎప్పుడు వస్తాయో, రైతుల సాగునీటి కష్టాలు తీరేదెన్నడోనని రైతులు ఎదురుచూస్తున్నారు.

యాసంగి పంట కోసమే బోర్ల తవ్వకం..

వర్షా కాలంలో పంటల దిగుబడులు తగ్గిపోవడంతో కనీసం యాసంగి పంటను పండించుకుని పంట దిగుబడి పెంచుకుందామంటే పాత బోరుబావులన్నీ ఎత్తిపోతుండడంతో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి రాత్రింబవళ్లు బోర్లు తవ్విస్తున్నారు. ఒక్కో రైతు 150 నుంచి 600 ఫీట్ల లోతు బోర్లు తవ్విస్తున్నారు. ఒక్కోసారి నీళ్లు పడకపోవడంతో ఒక్కో రైతు రెండు నుంచి మూడు బోరుబావులను తవ్విస్తున్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

'మిషన్', ప్రాణహిత-చేవెళ్ల నీరు అందేదెన్నడో..

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాణహిత-చేవేళ్ల సాగునీటి పథకానికి ఇప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం పలు డిజైన్లు మార్పు చేసినప్పటికీ పనులు మాత్రం పూర్తి కాకపోవడంతో ఆ పథకం లక్ష్యం నెరవేరలేకపోయింది. అలాగే టీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని తీసుకువచ్చి రాష్ట్రంలోని చెరువులన్నింటిని పునరుద్ధరణ చేపడుతోంది. మిడ్‌మానేరు, కాళేశ్వరం నీటిని తీసుకువచ్చి పునరుద్ధరణ చేపట్టిన చెరువుల్లో నింపుతామన్న మాటలు కూడా ఇప్పట్లో సాధ్యమయ్యేలా లేవు. ఆ నీళ్లు వచ్చే వరకు తమ పంట భూములన్నీ బీళ్లు వారుతాయనే ఉద్దేశ్యంతో రైతులు బోరుబావుల పై ఆధారపడాల్సి వస్తోంది. మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట్, బంజపల్లి, సోమార్‌పేట్, ఘన్‌పూర్(ఎం), లచ్చాపేట్, భవానిపేట్, పోతారం, ఇసాయిపేట్, పరిధిపేట్, పాల్వంచ తదితర గ్రామాల్లోని రైతులు బోర్లను తవ్విస్తూ అప్పుల్లో కూరుకపోతున్నారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలంతో పాటు రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి, భిక్కనూరు, దోమకొండ, కామారెడ్డి, గాంధారి, లింగంపేట్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ తదితర మండలాల్లో సైతం రైతులు పంటలు సాగు చేసుకోవడానికి పాతల గంగను పైకి తేవడానికి లక్షల రూపాయలు వెచ్చిస్తూ బోర్లను తవ్విస్తున్నారు.

వర్షపాతం తగ్గడంతోనే వట్టిపోతున్న బోర్లు..

కామారెడ్డి జిల్లాలో వర్షపాతం తగ్గడంతోనే బోరుబావులు వట్టిపోతున్నాయి. గత సంవత్సరం కంటే ఈ యేడాది వర్షపాతం తగ్గిపోయింది. జిల్లాలో 1040.6 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా 990.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అడపా దడపా వర్షాలు కురవడంతో ఈ కురిసిన వర్షం కూడా భూగర్భంలోకి వెళ్లకపోవడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందలేదు. దీనికి తోడు గత మూడేళ్ల క్రితం కురిసిన వర్షాలే తప్ప ఆ తర్వాత కురిసిన వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో భూగర్భ జలాలు పెంపొందలేవు. రోజు రోజుకు భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. ఈ వర్షాకాలంలో సాధారణ వర్షాపాతం కంటే తక్కువగానే ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. రెండేళ్ల సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షాలు కురిస్తే తప్ప భూగర్భ జలాలు వృద్ధి చెందే అవకాశాలు లేవని భూగర్భ జలశాఖాధికారులు పేర్కొంటున్నారు.

వారం రోజుల్లో రెండు బోర్లు వేయించాను..



నాకు పది ఎకరాల మెట్ట భూమి ఉంది. వర్షాకాలంలో వర్షదారంతో పంటలు పండిస్తున్నాను. వర్షకాలం తర్వాత భూములన్నీ బీడుగా ఉంటున్నాయి. దీంతో బోర్లు వేయాలని నిర్ణయానికి వచ్చాను. వారం రోజుల్లో రెండు బోరుబావులను తవ్వించాను. కానీ ఒకదానిలో మాత్రం తాగడానికి నీరందించే నీళ్లు మాత్రమే వచ్చాయి. గత ఐదేళ్లగా ఇప్పటి వరకు లక్షల రూపాయలు ఖర్చు చేసి 19 బోర్లు వేశాను.

- నూనవత్ రమేష్, రైతు, ఎల్లంపేట గ్రామం, నడిమితండా

బీడు భూములు సాగులోకి తేవడానికే బోర్లు వేస్తున్నాం..



నాకు మొత్తం పది ఎకరాల మెట్ట భూమి ఉంది. ఏడేళ్ల క్రితం ఒక బోరు వేయించాను. అందులో కొంత నీరు రావడంతో మూడు ఎకరాల్లో ఆరుతడి పంటలను పండిస్తున్నాను. ఈ ఏడు వర్షాలు తక్కువ కురవడంతో ఉన్న బోరులో నీరు తగ్గిపోయి వట్టిపోయింది. దీంతో శుక్రవారం రాత్రి మరో బోరు బావి తవ్వించాను. 410 ఫీట్ల లోతు బోరు వేసిన చుక్క నీరు రాలేదు. ఇలా మొత్తం మూడు బోర్లను తవ్వినా ఫలితం లేకుండా పోయింది.

- అజిమేర సెవ్యా, రైతు, ఎల్లంపేట గ్రామం, నడిమితండా


అయ్యో.. అన్నదాత

శీతాకాలం.. జరపదిలం!

» చిన్నపాటి జాగ్రత్తలతో అనారోగ్యానికి చెక్

మీ కోసం



పెద్దబజార్, జనవరి 6 : శరీరానికి బయటి వాతావరణ పరిస్థితులకు అవినాభావ సంబంధం ఉంది. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండగానే సరిపోదు. అది నిర్ణీత ఉష్ణోగ్రతతో ఉండాలి. అతిగా చల్లబడినా, అతిగా వేడిగా ఉన్నా ఇబ్బందే. ఇలాంటి పరిస్థితుల్లో శరీరంలో మార్పులు చోటు చేసుకుంటాయి. ప్రస్తుతం శీతకాలంలో చలిగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అతి శీతల గాలులలను పీల్చితే పలు రోగాలు చుట్టు ముడతాయి. అందువల్ల శీతకాలంలో జాగ్రత్త తప్పనిసరి అంటున్నారు వైద్యులు.

ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ : ఈ కాలంలో పిల్లలు పెద్దలు అందరిలోనూ కనిపించే సమస్య ఊపిరితిత్తుల ఇన్‌పెక్షన్. ఉదయం, సాయంత్రం పూట గాలి అతి చల్లగా ఉంటుంది. ఈ గాలి పీల్చినప్పుడు అంగటిలోని ప్రాణాలతో చర్య జరిగి, దగ్గు రావడం రొంపతో ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ వస్తాయి. అందువల్ల చల్ల గాలి పీల్చకుండా ముక్కుకు గుడ్డ కట్టుకోవాలి. అస్తమా ఉన్న వారు చాలా జాగ్రత్తగా ఉండాలి.



చర్మం పగుళ్లు : చలిగాలికి చర్మం ముడుచుకపోతుంది. దీని ప్రోస్‌బైట్ అంటారు. ఎంతో కష్టపడితే తప్ప చెమట పట్టదు. దీని వల్ల చర్మం సహజత్వాన్ని కోల్పోతుంది. కొందరి చర్మం పెలుసుబారుతుంది. తెల్లగా మారుతుంది. చర్మం డ్రై అయినందు వల్ల ఎదురయ్యే సమస్యలు ఇవి. చర్మం పొడిబారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

స్వైన్‌ఫ్లూ ఇన్‌ఫ్లూయెంజా డెంగ్యూ : శీతకాలంలో ప్రధానంగా చుట్టుముట్టే రోగాలు స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయెంజా, డెంగ్యూనే. జ్వరం ఎక్కువ రోజులు ఉండడం, ఒంటిపై దద్దుర్లు, కీళ్లనొప్పులు వంటి రోగ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. డెంగ్యూ వల్ల ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోయే ప్రమాదం ఉంది. తక్షణమే స్పందించకపోతే ప్రాణాలకే ప్రమాదం.

యేడాది లోపు పిల్లలు జాగ్రత్త : ఏడాది లోపు పిల్లలను జాగ్రత్తగా పెంచాలి. వీరి చర్మం అడుగున కొవ్వు పొరలు తక్కువగా ఉన్నందున ఎక్కువ చలిని తట్టుకోలేరు. అందువల్ల వారి శరీర ఉష్ణోగ్రత క్రమబద్దంగా ఉండేలా చూడాలి. రెండురోజులకు ఒకసారి గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలి. ఆరు బయట కాకుండా స్నానాల గదిలోనే స్నానం చేయించాలి. స్నానం చేసిన వెంటనే పొడి వస్త్రంతో తుడవాలి. నూలు వస్త్రాలు వేసి వాటిపై స్వెట్టర్లు వేయాలి. తలకు మంకీ క్యాప్, కాళ్లకు సాక్సులు, చేతులకు గ్లౌజ్‌లు వేయాలి. పడుకునేటప్పుడు బిడ్డను గట్టిగా అనుకొని తల్లి పడుకోవాలి.

వ్యాక్సిన్‌లు చేయించాలి : స్వైన్‌ఫ్లూ, ఇన్‌ఫ్లూయెంజాలు రాకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్‌లు వేయించాలి. అనారోగ్యం చేస్తే తక్షణం వైద్యుడిని సంప్రదించాలి. ప్రధానంగా జలుబు ఉంటే సాధారణ జలుబేనని అశ్రద్ధ చేవద్దు ఇది భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పిల్లల్లో ఎదుగుదల జ్ఞాపకశక్తి, జీర్ణశక్తి మందగిస్తాయి. పిల్లలకు గోరువెచ్చగా ఉన్న ఆహారమే తినిపించాలి. దోమల నుంచి రక్షణకు దోమతెరలు, రిపరెంట్లు వాడాలి. చలికాలంలో ఆహారం జీర్ణం కాదన్నది వట్టి భ్రమేనని పౌష్టికాహారం పెడితే పిల్లల్లో జీర్ణశక్తి పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

పిల్లలపై శ్రద్ధ పెట్టాలి : శీతకాలంలో చిన్న పిల్లల పట్ల ఎక్కువ కేర్ తీసుకోవాలి. ప్రధానంగా బిడ్డను శరీరానికి ఆనించుకొని తల్లి పడుకోవాలి. దీన్నే కంగారు మదర్ కే ర్ అంటారు. ఒకరి శరీరం మరొకరికి తగలడం వల్ల వెచ్చదనం ఉత్పన్నమవుతుంది. దీని వల్ల ఇద్దరికి ఎంతో మేలు జరుగుతుంది. శిశువుకు తల్లి వెచ్చదనం సోకడంతో పాటు చనుబాలు బాగా వస్తాయి. శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పిల్లలను ఎట్టి పరిస్థితులలోనూ బయటకు తిప్పకూడదు. ఒకవేళ తీసుకెళ్లాల్సి వస్తే చలి గాలి ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరి..

- అతివేడి, అతి చల్లని నీటితో స్నానం చేయకూడదు. గోరువెచ్చని నీటితో స్నానం చేసి పొడిగుడ్డతో తుడుచుకున్నాక కొబ్బరి నూనె రాసుకోవాలి.
- మంచు కురిసే వేళలో ఆరుబయట నడక, వ్యాయాయం మంచిది కాదు. చల్ల గాలి, మంచు ప్రభావం చర్మం పైన, గొంతు, ఊపిరితిత్తులపైన చూపుతుంది.
- బయటకు వెళ్లేటప్పుడు ప్రయాణ సమయంలో చల్లగాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా ముక్కుకి పరశుభ్రమైన వస్త్రం కట్టుకోవాలి. దగ్గు, జలుబు దూరం చేసుకోవచ్చు.
- అస్తమా, ఇతరత్రా ఊపిరితిత్తుల వ్యాధులున్న వారు ఇంట్లోనే వ్యాయామం చేసుకోవడం ఉత్తమం.
- ఎ.సి, ఫ్రిజ్‌లు వాడకూడదు. ఫ్రిజ్ ఉపయోగించిన నిల్వ ఉన్న పదార్థాలు తినకూడదు. తప్పని పరిస్థితుల్లో ఎ.సి. వాడితే 26, 28 డిగ్రీలు పెట్టుకోవాలి.
- ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. దీనివల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. కాచి చల్లార్చిన నీటినే తాగాలి.
- శరీరంపై చల్లగాలి ప్రభావం లేకుండా వీలైనంత వరకు ఒంటిపై దుస్తులు వేసుకోవాలి. మరి చలిగా ఉంటే స్వెట్టర్ ధరించడం మంచిది.
- అవకాశం ఉన్న వారు గదిలో హీటర్లు వాడాలి. గదిని ఎప్పుడు వెచ్చగా ఉంచుకోవాలి. గదిని వేడిగా ఉంచేందుకు కుంపట్లు పెట్టకూడదు. దీని నుంచి వెలువడే పొగతో సమస్యలు వస్తాయి.
- ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలి. నీటిని కూడా ఎక్కువగా తాగాలి. కూల్ డ్రింక్‌లు, ఐస్‌క్రీవ్‌లకు దూరంగా ఉండాలి.
- దోమలను నిరోధించే సాధనలు వాడాలి.
- పోషక ఆహారాన్ని తీసుకోవడం మంచిది. పిల్లలకు క్రమం తప్పకుండా ఉడికించిన గుడ్డును తినిపించాలి. దీనివల్ల వారిలో జీర్ణశక్తి పెరుగుతుంది.

సంతాన ప్రదాత పేట్‌సంగెం సంగమేశ్వరుడు

• గ్రామంలో సగానికి పైగా 'ఎస్' అక్షరంతోనే పేర్లు • కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగుబంగారం సంగమేశ్వరాలయం

గాంధారి, జనవరి 6 : హైందవ సాంప్రదాయంలో సంతానం కలిగిన స్త్రీ జీవితం పరిపూర్ణమైనదిగా భావిస్తారు. అంటే స్త్రీ మరో జీవికి జన్మనివ్వాలని అర్థం. అలాంటి ధన్యజీవిగా స్త్రీని మార్చే దేవతగా కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పేట్‌సంగెం గ్రామంలో వెలసిన సంగమేశ్వరుడికి పేరుంది. ఆలయంలో శివలింగం ఉన్నందున ప్రజలందరూ సంగమేశ్వరుడిగా పిలుస్తారు. ఈ ఆలయం చాలా పూరాతనమైనదిగా ఆలయాన్ని చూస్తే అర్థమవుతుంది. భారత దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న సమయంలో ఈ ప్రాంతం నిజాంపాలకుల ఆధీనంలో ఉండేది. సంతాన ప్రదాతగా వెలుగొందిన సంగమేశ్వరుడు ప్రతిష్ఠను దెబ్బతీయాలని అధికారంలో ఉన్న నిజాం నవాబులు పథకం వేసి ఆలయంపైదాడి చేయడంతో ఆలయం ముందు ఉన్న బసవన్న విగ్రహం ధ్వంసం అయినట్లు ఇప్పటికీ ఆనవాళ్లు ఉన్నాయి. ఆ దాడిలోనే నంది విగ్రహం చెవులు, కాళ్లు, నోరు పగిలిపోయాయి. ఈ ప్రాంత ప్రజలతో పాటు సరిహద్దు రాష్ట్రలైన, మహారాష్ట్ర, కర్నాటకలలోని పలు గ్రామాల ప్రజలు సంగమేశ్వరుడిని ఆరాధించి సంతానాన్ని పొందుతున్నారు. ఆలయ ప్రాంగణంలో గల బిల్వ వృక్షంతో పాటు మరో రకమైన చెట్టు ఆకులతో తయారు చేసిన మందులు సేవించిన సంతానం లేని స్త్రీలు సంతానం పొందగలరని సంగమేశ్వరుడిపై నమ్మకం ఉన్న వారంత భావిస్తారు. అదే భావనలో ప్రస్తుతం కూడా వందలాది మంది స్త్రీలు ఆలయ పూజారులు అందించే మందును సేవించి ఇప్పటికీ సంతానం పొందుతున్నారు. మారిన ప్రస్తుత రోజుల్లో కూడా సంగమేశ్వరుడి ఆలయ పూజారులు వేసే మందు వల్ల సంతానం కలుగడం భగవంతుడి గొప్పతనంగా భావిస్తారు. సంగమేశ్వరుడి ఆశీర్వాదంతో సంతానం పొందిన వారంతా దేవుని వరప్రసాదంతో పుట్టిన పిల్లలకు కొందరు పుట్టు వెంట్రుకలు తీయడం ఆలయ ప్రాంగణంలో జరుగుతుంది. కులమతాలకతీతంగా సంతానం ప్రసాదించే దేవుడిగా సుదూర ప్రాంతాల వరకు ప్రచారంలో ఉన్న సంగమేశ్వర ఆలయంలో ప్రతీ సంవత్సరం హనుమాన్ జయంతి రోజున రెండు రోజుల పాటు బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన రథంపై దేవుడి ప్రతిమను గ్రామంలో ఊరేగిస్తారు. దేవదాయశాఖ మరింత అభివృద్ధి పరిస్తే ప్రాముఖ్యత నలుదిశలా విస్తరుస్తుందని గ్రామస్తులు కోరుతున్నారు.


సంగమేశ్వర్ ఆలయం

దర్శనీయం


ఆలయంలో గర్భగుడి ముందు ఉన్న నంది విగ్రహం

'ఎస్' అక్షరంతోనే పేర్లు..

దేవుని వరప్రసాదంతో జన్మించిన వారి పిల్లలకు దేవుడిపై ఉన్న భక్తితో సంగమేశ్వరుడి మొదటి అక్షరం 'ఎస్'తో ప్రారంభమయ్యేట్లు పెట్టుకొని తమ మొక్కులు తీర్చుకుంటారు. పేట్‌సంగెం గ్రామంలో సగానికి పైగా గ్రామస్థులు ఎస్ అక్షరంతో తమ పేర్లు ఉండడం గమనార్హం.

భక్తుల కొంగుబంగారం.. సంగమేశ్వరుడు



సంగమేశ్వర ఆలయం భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా.. చెడు అలవాట్లు ఉన్నా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. పాము కాటుకు గురైన వారు కూడా స్వామివారిని దర్శించుకొని ప్రాణభిక్ష పొందుతున్నారు. దీంతో ప్రతీ సంవత్సరం గ్రామానికి చెందిన సుమారు 50 మంది భక్తులు శివమాలలు ధరించి నిత్య పూజలు చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు.

- కూచి గంగాధర్, గ్రామస్థుడు, పేట్‌సంగెం

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జీటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హామ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హామ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish person.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel.
(C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard (C) easy (D) early
62. (A) rulers (B) kings (C) heads (D) chiefs
63. (A) influential (B) corrupted (C) useless (D) beautiful
64. (A) middle (B) evening (C) night (D) end
65. (A) proved (B) appeared (C) viewed (D) cleared
66. (A) materials (B) thoughts (C) issues (D) discussions
67. (A) evident (B) ambiguous (C) vague (D) indecisive
68. (A) accord (B) talks (C) issues (D) thoughts
69. (A) economic (B) political (C) powerful (D) praiseworthy
70. (A) expected (B) existing (C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . . .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology (C) ideas (D) taste
72. (A) on (B) of (C) in (D) for
73. (A) shopper (B) client (C) man (D) businessmen
74. (A) gaudy (B) accessible (C) reliable (D) durable
75. (A) tackled (B) simplified (C) resolved (D) solved
76. (A) genuine (B) laboured (C) impulsive (D) inborn
77. (A) ahead (B) along (C) through (D) around
78. (A) amenities (B) comforts (C) luxuries (D) necessities
79 (A) connoisseurs (B) artists (C) experts (D) scientists
80. (A) local (B) particular (C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing (C) developed (D) developing
82. (A) handicap (B) disadvantage (C) inability (D) incapacity
83. (A) import (B) export (C)scientific (D) invention
84. (A) banked (B) traded (C) carried (D) expected
85. (A) since (B) ago (C) earlier (D) back

KEY						
		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్
అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్‌ఐఆర్/జెఆర్‌ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1
వెబ్‌సైట్: http://jntua.ac.in/

పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం దూర విద్య ద్వారా వివిధ పీజీ, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ(మేథ్స్, జువాలజీ).
అర్హత: సంబంధిత విభాగంలో బీఎస్సీ ఉత్తీర్ణత.

- ఎంఎ(ఇంగ్లీష్, తెలుగు, మ్యూజిక్ అండ్ ఉమెన్ స్టడీస్), ఎల్‌ఎల్‌ఎం(లా డిగ్రీ ఉండాలి).

అర్హత: ఏదైనా డిగ్రీ. ఎంఎ మ్యూజిక్‌లో చేరాలంటే బిఎ మ్యూజిక్ చేసి ఉండాలి.
పీజీ డిప్లొమా కోర్సులు: ఫ్యామిలీ అండ్ హెల్త్ కౌన్సెలింగ్, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, పబ్లిక్ రిలేషన్స్, అప్లికేషన్ సాఫ్ట్‌వేర్.
అర్హత: ఏదైనా డిగ్రీ.
డిప్లొమా కోర్సులు: మ్యూజిక్
అర్హత: పదో తరగతితో పాటు మ్యూజిక్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: http://www.spmvv.ac.in/

జుక్కల్

మైలారం, బొమ్మన్‌దేవ్‌పల్లికి వీఆర్వోల నియామకం

నస్రుల్లాబాద్, జనవరి 6: మండలంలోని మైలారం, బొమ్మన్ దేవ్ పల్లి గ్రామాలకు వీఆర్వోలుగా శనివారం బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ సంజయ్ రావు తెలిపారు. మైలారం గ్రామానికి సందీప్, బొమ్మన్ దేవ్‌పల్లికి శ్రీనివాస్ అనే వీఆర్వోలు వచ్చారని తెలిపారు. గతంలో వీరు వీఆర్‌ఏలుగా పనిచేశారని, నిజామాబాద్‌లో విధులు నిర్వహించగా, పదోన్నతిపై వీఆర్వోలుగా విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

నత్త నడకన మిషన్ భగీరథ..

మద్నూర్, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజలందరికి ఫిల్టర్ నీళ్లు అందించాలనే సదుద్దేశ్యంతో ప్రారంభించిన మిషన్ భగీరథ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఒకవైపు సీఎం కేసీఆర్ త్వరలో ప్రారంభిస్తామంటున్న ఈ పథకం మద్నూర్ మండలంలో మాత్రం వెనుకబడి ఉంది. మండలంలో 23 గ్రామ పంచాయతీల పరిధిలో 38 గ్రామాలుంటాయి. ఆయా గ్రామాల్లో 12కోట్ల రూపాయల నిధులతో 31 వాటర్‌ట్యాంకులు పైప్‌లైన్‌లు వేయాల్సి ఉండగా, 21ట్యాంకుల నిర్మాణం కోసం అగ్రిమెంట్ పూర్తి కాగా, ఆరు ట్యాంకుల పనులు మాత్రం పూర్తి కాగా, 13ట్యాంకుల పనులు కొనసాగుతున్నాయి. మిగతా ట్యాంకులు ఇంకా నిర్మాణం పనులే ప్రారంభించలేదు. అటువంటప్పుడు ప్రజలకు ఎప్పుడు నీరందిస్తారో చూడాల్సిందే. మద్నూర్ సమీపంలోని జాతీయ రహదారి పక్కన పైప్‌లైన్ పనులు పూర్తి చేసిన తర్వాత, జాతీయ రహదారిలో పైపులు ఉండిపోతాయని, మళ్లీ వేసిన పైపులను తవ్వేస్తున్నారు. అధికారులకు ఇంతమాత్రం తెలియకపోవడం విచారకరం. తవ్వేసిన పైపులు మళ్లీ వేయడం, వాటర్ ట్యాంకుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పనులు ఆలస్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అందరితో పాటు వెనుకబడిన ప్రాంతానికి ఇస్తారా లేదా వేచి చూడాల్సిందే.

▸▸ ట్యాంకుల నిర్మాణ పనుల్లో వెనుకబడ్డ మద్నూర్ మండలం

జరదేఖో!!



నిలిచిపోయిన నిర్మాణ పనులు ఇలా..



వేసిన పైప్‌లైన్‌ను తవ్వివేసిన దృశ్యం

'ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ'



సభ్యులకు శిక్షణ ఇస్తున్న అధికారి

పిట్లం, జనవరి 6: మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఎస్‌ఎంసీ కమిటి సభ్యులకు ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఎంఈవో దేవిసింగ్ పాఠశాలల అభివృద్ధి, ఎస్‌ఎంసీ సభ్యులు కొనసాగింపుపై వివరించారు. ఎస్‌ఎంసీ సభ్యుల విధులు, బాధ్యతలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. ఈ నిబంధనల ప్రకారం ఎస్‌ఎంసీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఈ శిక్షణలో ఆర్పీ దేవిచంద్, సీఆర్పీ హైమద్ పాషా, కృష్ణంరాజు, గోపాల్‌సింగ్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరంలో సంక్షేమ పథకాలపై సర్వే



సర్వే చేస్తున్న విద్యార్థులు

పిట్లం, జనవరి 6: మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం బాలుర విభాగం ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా కిష్టాపూర్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే బాలిక విభాగం వారు పిట్లం శాంతినగర్ కాలనీలో అవగాహన కల్పించారు. వారం పాటు శీతాకాల శిబిరంలో భాగంగా మరుగుదొడ్లు, స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు సురేష్, రాజారాం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

బాన్సువాడ టౌన్, జనవరి6: పట్టణంలోని పెద్దహనుమాన్ మందిరం, గౌలిగూడ, శ్రీరామ మందిరం, పాత బాన్సువాడ హనుమాన్ మందిరాలలో శనివారం ఆంజనేయస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. సింధూరంతో ఆంజనేయస్వామిని అలంకరించారు. ఆలయా నిర్వాహకులు మధ్యాహ్నం భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు.

మద్నూర్‌లో ఆరోగ్యనేస్తం ప్రారంభం



గుర్తింపు కార్డులను అందజేస్తున్న కలెక్టర్

మద్నూర్, జనవరి 6: మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం కార్యక్రమాన్ని కలెక్టర్ సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులకు గుర్తింపుకార్డులను అందజేశారు. మానవ సేవే మాధవ సేవగా భావించి విశ్రాంత ఉద్యోగులు చేసే సేవను ఆయన ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్న రోగులకు సహాయం అందించడానికి ఆరోగ్య నేస్తం కార్యకర్తలు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రారంభించిన స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం కార్యక్రమం విజయవంతం కావడంతో జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌వో, వైద్యులు, తహసీల్దార్ ధన్వాల్, ఎంపీడీవో నాగరాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి

▸▸ జిల్లా ప్రాజెక్టు అధికారిణి రాధమ్మ

మద్నూర్, జనవరి 6: అంగన్‌వాడీ కేంద్రాలు సమయ పాలనతో నడుస్తున్నాయా లేదా మండల పర్యవేక్షణ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా ప్రాజెక్టు అధికారిణి రాధమ్మ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె పరిశీలించి సూపర్‌వైజర్లతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందుతుందా అని వారిని ప్రశ్నించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అదేవిధంగా ఆయా మండల సూపర్‌వైజర్ తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని సిబ్బంది పనితీరును గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో అజీజ్ ఉన్నిసా, సూపర్ వైజర్లు వినోదా, సౌభాగ్య, బేబి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయంలో సూపర్ వైజర్లతో మాట్లాడుతున్న రాధమ్మ

అధ్వానంగా పరిసరాలు

▸▸ పెద్ద కొడప్‌గల్ పాఠశాల ఆవరణలో పందుల స్వైరవిహారం
▸▸ ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు.. పట్టించుకోని అధికారులు



పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పందులు

పెద్దకొడప్‌గల్, జనవరి 6: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండటంతో పందులు సంచరిస్తున్నాయని పీఆర్‌టీయూ దత్తత తీసుకున్న పాఠశాలను అభివృద్ధి చేస్తామని చెప్పిన నాయకులు కళ్ల ముందే ఇంత దుర్గంధం వెదజల్లుతూ పందులు విహరిస్తున్నాయని ఉపాధ్యాయులకు ఏ మాత్రం కనిపించడం లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పెద్దకొడప్‌గల్‌లో మండలంలోని కాటెపల్లి తండాలో అపరిశుభ్రం ఉండటం వల్లే డెంగ్యూ వ్యాది మహమ్మారి సంచరిస్తుందని అన్న విషయం ఉపాధ్యాయులకు తెలిసిందే. పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉండటం వల్ల నీటిపై దోమలు చేరుకుంటున్నాయని పీఆర్టీయూ నాయకులు పాఠశాలకు రంగులు వేశారని, పాఠశాల ఆవరణలో మాత్రం శుభ్ర పర్చడం లేదని దీనికి ఇలాగే వదిలి వేస్తే పిల్లలకు ఏవైనా జబ్బులు వస్తాయని తల్లిదండ్రులు, విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పరిసరాలను శుభ్రపరచాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



ఆనంద్ రావు,
పిల్లల వైద్యుడు, మద్నూర్

ఆంధ్రజ్యోతి: చలికాలంలో చిన్నారుల ఆరోగ్యం పట్ల ఎటువంటి శ్రద్ధ తీసుకోవాలి ?

వైద్యుడు: చలికాలంలో చిన్నారులకు ఉన్ని దుస్తులు వేసి వేడిగా ఉంచాలి.

ఆంధ్రజ్యోతి: పిల్లలకు తల్లిపాలు ఎప్పటి నుంచి తాగించాలి ?

వైద్యుడు: పిల్లలు పుట్టిన రెండు గంటల లోపు పిల్లలకు తల్లిపాలు పట్టాలి.

ఆంధ్రజ్యోతి: చిన్నారులకు ఎప్పటి నుంచి ఇంజక్షన్ ఇప్పించాలి ?

వైద్యుడు: పుట్టిన 15 రోజుల నుంచి బీసీసీ, పోలియో ఇంజక్షన్ వేయించాలి.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ ఆస్పత్రిలో మీరు ఎప్పటి నుంచి అందుబాటులో ఉంటారు ?

వైద్యుడు: ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాను.

ఆంధ్రజ్యోతి: చిన్నారులు అనారోగ్యం బారిన పడకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి.

వైద్యుడు: చిన్నారులను ఎత్తుకునే ముందు చేతులను శుభ్రం చేసుకోవాలి. వారి చుట్టు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి. బట్టలు మారుస్తూ ఉండాలి.

లెన్స్‌స్టోరీ

శిథిలావస్థలో భవనం



బీటలు వారిన అంగన్‌వాడీ కేంద్రం

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో చిన్నారులు చదువుకునే అంగన్‌వాడీ కేంద్రం పాఠశాలలోని శిథిలావస్థ భవనంలో కొనసాగుతుంది. ఈ భవనం ఎప్పుడు కూలిపోతుందోనని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ శిథిలావస్థ భవనం పక్కనే నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం అంసపూర్తిగా ఉంది. అది ప్రారంభం అయ్యేదెప్పుడోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్ర భవనం పూర్తి చేయించాలని కోరుతున్నారు. **(- మద్నూర్)**

మద్నూర్ ఎంపీటీసీ ఎన్నికల బరిలో నలుగురు అభ్యర్థులు

మద్నూర్, జనవరి 6: ఎంపీటీసీ 2 ఉప ఎన్నిక పోటీలో నలుగురు అభ్యర్థులు ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి కిషన్ తెలిపారు. శనివారం విత్‌డ్రా చివరి రోజు కావడంతో మూడు నామినేషన్లు ఉప సంహరించుకోగా, నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోపాల్ పాంచాల్, టీఆర్ఎస్ అభ్యర్థిగా బాలాజీ, బీజేపీ అభ్యర్థిగా రాములు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా విఠల్ రెంజర్లవార్ ఉన్నారని తెలిపారు. ఈ నెల 11న ఎన్నికలు జరుగుతాయని, 13న ఫలితాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. గతంలో గెలిచిన బీజేపీ అభ్యర్థి గాండ్ల సంజయ్ తన పదవికి రాజీనామా చేయడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి.

ఇలాగైతే రహదార్లు ధ్వంసం అయినట్లే!

» కేజ్‌వీల్ ట్రాక్టర్లను రోడ్లపై దర్జాగా తిప్పుతున్న యజమానులు » పట్టించుకోని అధికారులు..

జరదేఖో!!



రహదారిపై కేజ్ వీల్ ట్రాక్టర్లు నడుపుతున్న దృశ్యం

బీర్కూర్, జనవరి 6: ప్రభుత్వం ఒకవైపు రహదారుల నిర్మాణం కోసం కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేస్తుంటే మరోవైపు రహదారుల ధ్వంసం కొనసాగుతోంది. బీర్కూర్ మండలంలోని పలు గ్రామాల్లో కేజ్‌వీల్ ట్రాక్టర్లను యథేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నాయి. సంబంధిత అధికారులెవ్వరూ కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్లు విచ్చలవిడిగా రోడ్లపై తిప్పుతున్నారు. దీంతో కోట్లాది రూపాయలతో నిర్మించిన రహదారులు ధ్వంసం అవుతున్నాయి. బాన్సువాడ శివారులోని బీర్కూర్ చౌరస్తా నుంచి బీర్కూర్ మీదుగా పోతంగల్ వరకు సుమారు రూ.30కోట్లతో ఇటీవల రహదారి విస్తరణ పనులు చేపట్టారు. రహదారికి మహర్దశ పట్టిందని సంతోష పడుతున్న తరుణంలో కేజ్‌వీల్ ట్రాక్టర్లు రహదారిపై తిప్పుతుండటంతో రోడ్లన్నీ చిన్నాభిన్నం అవుతున్నాయి. పలు గ్రామాల ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేజ్‌వీల్ ట్రాక్టర్లను రహదారులపై దర్జాగా తిప్పుతుంటే సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు ఇటీవల బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేజ్ వీల్ ట్రాక్టర్లను రహదారులపై నడుపకూడదని ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చెప్పారు. అయినప్పటికీ పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ఒకవేళ పోలీసు, రెవెన్యూ అధికారులు రహదారులపై కేజ్‌వీల్ ట్రాక్టర్లను నడుపుతున్న సమయంలో పట్టుకుని కేసులు నమోదు చేసేందుకు ప్రయత్నిస్తే స్థానిక నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వదిలి పెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ కేజ్‌వీల్ ట్రాక్టర్లు రహదారులపై నడుపుతుండటంతో కోట్లాది రూపాయల ప్రజా ధనం వృథా అవుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై నడిపే కేజ్ వీల్ ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇంటర్వ్యూ

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నాం



వసంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్
బీసీ గురుకుల పాఠశాల, బీర్కూర్

ఆంధ్రజ్యోతి: బీసీ గురుకుల పాఠశాలలో ఎంతమంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు.?

ప్రిన్సిపాల్: 240మంది విద్యార్థుల భర్తీకి సీట్లు కేటాయించారు. ఇప్పటి వరకు 210 మంది విద్యార్థులను చేర్చుకున్నాం.

ఆంధ్రజ్యోతి: ఈ గురుకులంలో ఎన్ని తరగతులను నిర్వహిస్తున్నారు ?

ప్రిన్సిపాల్: మొదటి సారి ప్రారంభించం కాబట్టి 5,6,7, తరగతులను నిర్వహిస్తున్నాం. ప్రతీ సంవత్సరం ఒక తరగతిని పెంచుకుంటు వెళ్తాం. ఒక్కో తరగతిలో 2 సెక్షన్‌లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌లో 40 మంది విద్యార్థులు చదువుకుంటారు.

ఆంధ్రజ్యోతి: గురుకులం అద్దె భవనంలో కొనసాగుతుంది కదా?

ప్రిన్సిపాల్: ఈ భవనంలో 200 మంది విద్యార్థులకే కష్టం ఉంది.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా ?

ప్రిన్సిపాల్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నాం. ఉదయం పాలు, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రికి భోజనం అందిస్తున్నాం.

లెన్స్‌స్టోరీ

నీటి సౌకర్యం కల్పించండి



వృథాగా మారిన మరుగుదొడ్లు

బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలోని ప్రముఖ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోని కంపుకొడుతున్నాయి. ప్రస్తుతం వాటికి నీటి సౌకర్యం లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లు, మూత్రశాలలను ఉపయోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు.

(-బీర్కూర్)

'ధర్మదీక్ష' ను విజయవంతం చేయండి'



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

బాన్సువాడటౌన్, జనవరి 6: కుటుంబ భద్రత లేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గజ్వేల్‌లో తలపెట్టిన ఆయూత ధర్మదీక్షను విజయవంతం చేయాలని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులను, ఉద్యోగులను కోరారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయూత ధర్మదీక్షకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీపీఎస్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ఈయూ అధ్యక్షులు నక్క ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అనంత రాజు, కోశాధికారి శ్రీకాంత్, నిఖిల్, చంద్రకాంత్, తదితరులున్నారు.

శబరిమలైకి తరలిన స్వాములు

బాన్సువాడ టౌన్, జనవరి 6: 41రోజుల పాటు కఠిన దీక్షను ముగించుకున్న అయ్యప్ప దీక్ష స్వాములు శనివారం ఇరుముడి కట్టుకుని కేరళ రాష్ట్రంలోని శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. స్థానిక అయ్యప్ప ఆలయంలో గురు స్వాములు బెజుగం శంకర్, గురు వినయ్, ర్యాల విఠల్ రెడ్డి, దీక్ష స్వాములకు ఇరుముడి కట్టారు. మధ్యాహ్నం వేళలో ఆలయ ప్రాంగణంలో భక్తులకు, దీక్ష స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు కూడా అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి దీక్ష స్వాములను మంగళ హారతులతో ఘనంగా సాగనంపారు. వెళ్లిన వారిలో తాటి ప్రశాంత్, శ్రీనివాస్, చిదుర సుదాకర్, రుద్రంగి అశోక్, అర్చపల్లి సాయిరెడ్డి, చౌదరి తదితరులున్నారు.



ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గురుస్వాములు

నాచుపల్లిలో గ్రామసభ



సభలో మాట్లాడుతున్న అధికారులు

నస్రుల్లాబాద్, జనవరి 6: మండలంలోని నాచుపల్లిలో గురువారం వాయిదా పడ్డ గ్రామసభ శనివారం జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామ పంచాయతీ సునీత ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ గ్రామసభలను ప్రజా సమస్యల పరిష్కారానికే నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం గ్రామాభివృద్ధికి కావాల్సిన తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారికి వెండి అభయ హస్తాలు బహూకరణ



వెండి హస్తాలను అందజేస్తున్న దృశ్యం

బీర్కూర్, జనవరి 6: బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తిమ్మాపూర్‌కు చెందిన ఓ భక్తురాలు వెండి అభయ హస్తాలు చేయించింది. ఈ మేరకు శనివారం టీటీడీ మేనేజర్ లింగాల కృష్ణారెడ్డికి వెండి అభయ హస్తాలను అందజేసింది. ఈ సందర్భంగా టీటీడీ మేనేజర్ లింగాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తిమ్మాపూర్‌కు చెందిన అచ్చయమ్మ అనే భక్తురాలు 45వేల రూపాయల వ్యయంతో స్వామి వారికి వెండి అభయ హస్తాలు తయారు చేయించిందని ఆయన తెలిపారు. ఈ మేరకు స్వామి వారికి బహూకరించినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా, శనివారం స్వామి వారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.మధ్యాహ్నం సమయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

'ప్రభుత్వం వికలాంగులను అన్ని విధాలా ఆదుకోవాలి'

బాన్సువాడ టౌన్, జనవరి 6: పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం దివ్యాంగులసమావేశాన్ని సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని పొట్టి గంగాధర్ డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

» కాంగ్రెస్ పిట్లం మండలాధ్యక్షుడు రాంరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పిట్లం, జనవరి 6: ప్రభుత్వం వీఆర్‌ఏ సాయిలు కుటుంబానికి రూ. 30లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీఆర్‌ఏ సాయిలును ఇసుక ట్రాక్టరే హత్య చేసినప్పటికీ తెరాస పార్టీ ప్రభుత్వం రూలింగ్‌లో ఉందని, ఈ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో ఇటుక ట్రాక్టర్లు వెళ్లే ప్రసక్తే లేదని, ఇసుక ట్రాక్టరే సాయిలును హత్య చేశారని ఆయన అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సాగర్' ప్రధాన కాల్వ టిన్ రెగ్యురేటర్లకు తూట్లు

- మంజీరా ఉప నదిలోకి వృథాగా పోతున్న నీరు
- పట్టింపులేని ఇరిగేషన్ అధికారులు



నిజాంసాగర్ ప్రధాన కాల్వకు అనుసంధానంగా ఉన్న టిన్ రెగ్యురేటర్ గేట్లు

బాన్సువాడ, జనవరి 6: లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే నిజాంసాగర్ ప్రధాన కాల్వకు అనుసంధానంగా ఉన్న టిన్ రెగ్యురేటర్ల ద్వారా వృథాగా నీరు మంజీరా నదిలోనికి ఉరుక లు వేస్తోంది. యాసంగిలో లక్షా 8వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖాధికారులు ప్రణాళిక రూపొందించిన విషయం విధితమే. యాసంగి పంటల సాగు కోసం 2017 డిసెంబర్ 7 నుంచి నిజాంసాగర్ ప్రధాన కాల్వ వెంట నీటిని విడుదల చేస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 3 టీఎంసీల నీటిని యాసంగి పంటల కోసం విడుదల చేశారు. ప్రధాన కాల్వకు అనుసంధానంగా ఉన్న టిన్ రెగ్యూరేటర్ల గేట్లు తుప్పుపట్టి వాటి ద్వారా ప్రధాన కాల్వలోనికి నీరు మంజీరా నదిలోనికి వృథాగా వెళుతున్నా.. నీటి పారుదల శాఖాధికారులు చూసీ చూడనట్లుగా వ్యవరిస్తున్నారని ఆరోపణలున్నాయి. నీటి పారుదల శాఖ అధికారులు వృథాగా వెళ్లే నీటిని చూస్తూ ఊరుకుంటున్నారనే సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నీటిని అరికట్టకుండా అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులకు ఒత్తిడి చేయడంతో వృథా నీటిని అరికట్టలేక పోతున్నారు. డిసెంబర్ 7, 2017 నుంచి ఇప్పటి వరకు దాదాపు 0.5 టీఎంసీల నీరు మంజీరాలోనికి వెళుతుంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు ససేమిరా అనడం గమనార్హం. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ఈ యాసంగిలో 2 లక్షల 8 వేల ఎకరాలకు మార్చి చివరి వరకు సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 30రోజుల పాటు నీటిని విడుదల చేస్తూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాల్వకు అనుసంధానంగా ఉన్న టిన్ రెగ్యురేటర్లను మరమ్మతులు చేయకపోవడం పట్లనే ఈ నీరు వృథాగా వెళుతూనే ఉంది. ఈ గేట్ల మరమ్మతుల కోసం హైడల్ పవర్‌స్టేషన్ అధికారులు ప్రతిపాదనలు రూపొందించినా మరమ్మతుల కోసం నిధులు మంజూరు కాలేకపోయాయి. ప్రతీఏటా మంజీరా నది వెంట ఉన్న మంజీరా పరివాహక ప్రాంత గ్రామ రైతులు మంజీరా నదిలోకి వెళ్లే నీటితోనే పంటలు సాగు చేస్తుంటారు. కానీ మంజీరా నదిలో నీటి నిలువలు లేకపోవడంతోనే రైతులు దొంగచాటుగా టిన్ రెగ్యురేటర్లను ధ్వంసం చేసి మంజీరా నదిలోనికి నీటిని విడుదల చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు వృథా కాకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి 2017, డిసెంబర్ 7వ తేదిన నిజాంసాగర్ ప్రాజెక్టు పైన రాష్ట్ర జిల్లా ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాలను తుంగలో తొక్కి వృథా నీటిని అరికట్టకపోవడం గమనార్హం. నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 1505 అడుగులకు గాను, 1402.27 అడుగుల నీటి సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 14.033 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నిజాంసాగర్ ప్రధానకాల్వ వెంట 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నప్పటికీ టిన్ రెగ్యురేటర్ ద్వారా 212 క్యూసెక్కుల వృథా నీరు మంజీరా నదిలోనికి వెళుతూ ఉంది. మంజీరా ఉప నదిలోనికి వెళుతున్న వృథా నీటిని అరికట్టనట్లయితే నిజాంసాగర్ నీటి పరిమాణం రోజు రోజుకూ తగ్గే అవకాశం ఉంటుందని ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు.

వృథా నీటిని అరికడుతున్నాం..

- డిప్యూటీ ఈఈ దత్తాత్రేయ

టిన్ రెగ్యూరేటర్ ద్వారా వృథాగా మంజీరా నదిలోనికి వెళుతున్న నీటిని రెండు రోజుల కిందటే అరికట్టాం. గేట్లకు టిన్ రెగ్యూరేటర్లకు అడ్డంగా వేసిన ఇసుక బస్తాలు తొలగిపోవడం తోనే నీరు గేట్ల ద్వారా మంజీరాలోనికి వృథాగా వెళుతుంది.

ఇసుక అక్రమ రవాణాపై

సాయిలుకు ఎలాంటి సమాచారం లేదు : ఎస్పీ

కామారెడ్డి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పిట్లం మండలం కారేగామ్ గ్రామ శివారులో జరిగిన ప్రమాద సంఘటనపై అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని ఎస్పీ శ్వేతారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పిట్లం కేసు తదుపరి విచారణలో భాగంగా శనివారం సేకరించిన సాంకేతి సాక్ష్యాదారాల ప్రకారం ఇసుక అక్రమ రవాణా గురించి బోయిని సాయిలుకు ఎటువంటి సమాచారం అందలేదన్నారు. శుక్రవారం తమ పోలీసులు విచారణ జరపగా సాక్ష్యాదారాల వివరణ, సాంకేతిక సాక్ష్యాదారాలతో సరిపోయాయని ఎస్పీ తెలిపారు. శవ పరీక్ష జరిపిన వైద్యాధికారులు ఇచ్చిన అభిప్రాయం ప్రకారం చనిపోయిన సమయంలో బాగానే మద్యం తాగినట్లు తేలిందన్నారు. మృతుడి భార్య చెప్పిన ప్రకారం సాయిలు ఆమెతో ఇంట్లో గొడవపడి కుమార్తె ఇంటికి బయలుదేరాడని,మృతుడు మద్యం తాగి ఉండడం వల్ల కారేగామ్ శివారులో కంబంపురికి వెళ్లే దారిలో పడిపోగా అటువైపు వెళ్తున్న ఎర్ర దుర్గయ్య ట్రాక్టర్ (ఏపీ25ఏఎల్ 7645)గల డ్రైవర్ అజాగ్రత్తగా వేగంగా నడుపడం వల్ల మృతునిపై నుంచి వాహనం వెళ్లడంతో బోయిన సాయిలు అక్కడికక్కడే చనిపోయాడని ఎస్పీ తెలిపారు. ఇప్పటి వరకు సేకరించిన పత్రాలు, సాంకేతిక ఆధారాలు, సాక్షులు, గ్రామస్థుల వివరాల ప్రకారం ఇటుక ట్రాక్టర్ వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, తమ ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ ఎర్ర అంబయ్య నేరాన్ని గ్రామ పెద్దల ముందు ఒప్పుకోవడం జరిగిందని, ఈ సంఘటనకు సంబందించి అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

రైతులపై రౌడిషీట్ కేసు ఎత్తివేత?

తాడ్వాయి, జనవరి 6: తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలోని రైతులపై నమోదైన రౌడిషీట్ కేసులను పోలీసు అధికారులు ఎత్తివేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో ప్రచురితమైన 'రైతులు రౌడీలా' అనే కథనానికి పోలీసు ఉన్నతాధికారులు స్పందించారు. ఇటీవల ఎల్లారెడ్డి డీఎస్పీ తాడ్వాయి పోలీసుస్టేషన్‌ను సందర్శించి కృష్ణాజివాడి గ్రామానికి చెందిన రైతులపై నమోదైన రౌడిషీట్ కేసు ఫైల్‌ను పరిశీలించారు. రౌడిషీట్ నమోదైన రైతుల ప్రవర్తన ఎలా ఉంది, వారి జీవన విధానం ఎలా ఉంది అనే విషయాలపై డీఎస్పీ ఆరా తీశారు. రౌడిషీట్ నమోదైన రైతులు గతంలో ఏయే కేసుల్లోనైనా నిందితులుగా ఉన్నారా అనే విషయంపై సమగ్రంగా విచారించారు. విచారించిన అంశాలను డీఎస్పీ పోలీసు ఉన్నతాధికారులకు పంపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి కృష్ణాజివాడి గ్రామానికి రైతులపై రౌడిషీట్ కేసులు పూర్తిస్థాయిలో ఎత్తివేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి' ఎస్సై అంజయ్యను వివరణ కోరగా కృష్ణాజివాడి గ్రామ రైతులపై నమోదైన రౌడిషీట్ కేసు విషయమై పూర్తిగా విచారించి ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. దాదాపుగా రౌడిషీట్ కేసులు పూర్తి స్థాయిలో ఎత్తివేసినట్లేనని తెలిపారు. కానీ ఉన్నతాధికారుల నుంచి ఎత్తివేతకు ఉత్తర్వులు అందిన తర్వాతనే కేసులు ఎత్తివేయబడుతాయని తెలిపారు.

రేషన్ దుకాణాల్లో..

ఈ పాస్ యంత్రాలతో 8 శాతం మిగులు

డీఎస్‌వో రమేష్

లింగంపేట, జనవరి 6: రేషన్ దుకాణాల్లో ఈ పాసు యంత్రాలను అమర్చడం వల్ల నవంబర్‌లో 10శాతం, డిసెంబరులో 8 శాతం మిగులు ఏర్పడిందని డీఎస్‌వో రమేష్ అన్నారు. ఆయన శనివారం లింగంపేట మండల కేంద్రంలోని 1, 2 నెంబర్ రేషన్ దుకాణాల్లో, ముస్తాపూర్‌లోని రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పాస్ యంత్రాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలోని 577 రేషన్ దుకాణాల్లో ఈ పాస్ మిషన్‌లు ఏర్పాటు చేశామని మొత్తం 2లక్షల46వేల కార్డులు ఉన్నాయని వాటిలో ఇప్పటి వరకు లక్షా24వేల కార్డుల లబ్ధిదారులు రేషన్ సరుకులను తీసుకువెళ్లారని ఆయన తెలిపారు. సర్వర్ డౌన్ కారణంగా కొంత జాప్యం జరుగుతుందని త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు. ప్రతీ నెల 15 వరకు లబ్ధిదారులు సరుకులను తీసుకువెళ్లాలని 15లోపు సరుకులు తీసుకువెళ్లని వారి సరుకులు వెనక్కి వెళ్లిపోతాయని ఆయన తెలిపారు. వరుసగా మూడు నెలలు సరుకులు తీసుకోకపోతే కార్డు సైతం రిజెక్టు అవుతుందని ఆయన అన్నారు. లబ్ధిదారులు విషయాన్ని గమనించి సరుకులు ప్రతీనెల 15లోపు సరుకులు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఈ పాసు యంత్రం ద్వారా సరుకులు రాని వారికి వీఆర్‌ఏ ద్వారా సరుకులు అందిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రవీందర్, రేషన్ డీలర్లు అబ్దుల్ నయీం, రమేష్, కృష్ణమూర్తి, సుధాకర్‌లతో పాటు డీలర్లు ఉన్నారు.

అయ్యప్ప స్వాములకు మైనార్టీ సోదరుల భిక్ష

పిట్లం, జనవరి 6: పిట్లం మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం దీక్ష స్వాములకు పిట్లం మైనార్టీ సోదరులు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వాములకు కుల, మత భేదాలు లేకుండా పిట్లం మైనార్టీ సోదరులు ప్రతీ ఏడాది మాదిరిగా శనివారం నిష్ఠతో వంటకాలు సిద్ధం చేసి భిక్ష అందించారు. ఈ భిక్షలో జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఎంపీటీసీ జగదీష్, ఎంపీపీ రజనీకాంత్‌రెడ్డి, సందీప్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రైమత్, రఫిక్, మైనార్టీలు హైమద్, కో-ఆప్షన్ కరీం, తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప ఆలయంలో స్వాములకు భిక్ష వడ్డిస్తున్న ముస్లింలు

వీఆర్‌ఏ సాయిలుది..

ముమ్మాటికీ ఇసుక మాఫియా హత్యే!

- కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలి
- ప్రభుత్వం ఆదుకోకపోతే ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన
- వీఆర్‌ఏల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అమ్ముల బాలనర్సు, రాములు



కారేగాంలో కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బాలనర్సు, రాములు

పిట్లం, జనవరి 6: వీఆర్‌ఏ బోయిని సాయిలు హత్య ముమ్మాటికీ ఇసుక మాఫియా హత్యేనని తెలంగాణ రాష్ట్ర వీఆర్‌ఏల అధ్యక్షుడు అమ్ముల బాలనర్సు, రాష్ట్ర కార్యదర్శి ఒంగూరు రాములు అన్నారు. శనివారం పిట్లం మండలంలోని కారేగాం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం విలేకరులతో రాష్ట్ర అధ్యక్షుడు అమ్ముల బాలనర్సు మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుక మాఫియా ట్రాక్టర్‌తో వీఆర్‌ఏను హత్య చేశారని టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బోయిని సాయిలు గత మూడు నెలల నుంచి వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నాడని, ప్రభుత్వమే వీఆర్‌ఏ ఉన్నప్పటికీ లేడని ప్రకటించడం చాలా బాధాకరమన్నారు. సాయిలు విధి నిర్వహణలో ఉండి కాకివాగులో నుంచి అక్రమంగా తీసుకెళుతున్న ఇసుకను ఆపడానికి ప్రయత్నించగా, ఇసుక మాఫియానే హత్య చేశారని ఆరోపించారు. రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు మిలాఖత్ అయి ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఐదెకరాల భూమిని ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీఆర్‌ఏ కుటుంబాన్ని ఆదుకోకపోతే ఈ నెల 8న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో వంతుల వారీగా వీఆర్‌ఏగా విధులు అమలులో ఉన్నాయని దానిని అలాగే వంతుల వారీగా విధులు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. ఆయన వెంట వీఆర్‌ఏ రాష్ట్ర కార్యదర్శి ఒంగూరు రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, సీఐటీయూ కార్యదర్శి రాములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య తదితరులు న్నారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!



సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మెన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకొని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.

పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి



sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

పజిల్ పూరించండి : 0
(ప్రతి వరుస 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

పొడుపు కథ : పనసపండు

జనరల్ నాలెడ్జ్ : ఆదిశంకరాచార్యులు

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



హైడల్ పవర్ స్టేషన్ ఆధునికీకరణకు

రూ.10 కోట్ల 58 లక్షలు మంజూరు

హైడల్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ రత్నాకర్

నిజాంసాగర్, జనవరి 6 : రాష్ట్రంలోని నిజాంసాగర్ హైడల్ పవర్ స్టేషన్ ఆధునికీకరణ కోసం 10 కోట్ల 58 లక్షల రూపాయలు మంజూరయ్యాయని హైడల్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ రత్నాకర్ తెలిపారు. శనివారం నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల హైడల్ పవర్ స్టేషన్‌ను పరిశీలించారు. హైడల్ పవర్ స్టేషన్‌లోని యూనిట్ 1, 2లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన ఈ పవర్ స్టేషన్‌ను ఆధునికీకరణ చేసేందుకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పవర్ స్టేషన్‌ను ఆధునికీకరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, శ్రీశైలం, అప్పర్ లోయర్, జూరాల, పులిచింతల, నిజాంసాగర్, సింగూరు, పెద్దపల్లిల్లో హైడల్ పవర్ స్టేషన్లు ఉన్నాయని, ఈ స్టేషన్లలో 5,595.3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఆయన అన్నారు.



హైడల్ పవర్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల బృందం

రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి 2,882 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 9,300 మెగావాట్ల విద్యుత్ లక్ష్యం కాగా, 8,271 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నామని ఆయన అన్నారు. సోలార్, హైడల్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి జరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు జనవరి 1వ తేది నుంచి 24 గంటల పాటు నిరాటంకంగా వ్యవసాయరంగానికి విద్యుత్‌ను అందిస్తున్నామని, ఇక రైతులు సిరులు పండించుకోవచ్చని ఆయన అన్నారు. నిజాంసాగర్ హైడల్ పవర్ స్టేషన్ 1954లో నిర్మాణం చేశారని, ఈ కేంద్రంలో అప్పట్లో 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేదని ఆయన అన్నారు. ఆయన వెంట ఎస్ఈలు నాగమణి, వెంకట వర్మ, చంద్రయ్య, గంగాధర్, డీఈ శ్రీకాంత్‌లు ఉన్నారు. ు.

2019లో కాంగ్రెస్‌దే అధికారం

పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సదాశివనగర్ రూరల్, జనవరి 6: తెలంగాణలో 2019లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్‌లో జరిగే కాంగ్రెస్ సమావేశానికి వెళ్తున్న సందర్భంగా సదాశివనగర్ మండలం పద్మాజివాడి ఎక్స్‌రోడ్ వద్ద స్థానిక నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవన్నారు. కేవలం మాటలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. సోనియాగాంధీ పార్టీని త్యాగం చేసి తెలంగాణ ఏర్పాటుకు కృషి చేస్తే త్యాగాలతో సాధించిన తెలంగాణను కేసీఆర్ కుటుంబం భోగాలు అనుభవిస్తుందన్నారు. 12 సంవత్సరాలు తెలంగాణ ఆకాంక్షతో అన్ని పార్టీలు, విద్యార్థి లోకం, కర్షక లోకం చేసిన ఉద్యమానికి ఫలితంగా తెలంగాణ దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమడుగు సురేందర్, సుభాష్‌రెడ్డి, డాక్టర్ వెంకట్, మండల అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, నాగాగౌడ్, కొప్పుల గంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, మోయినొద్దీన్, మోహన్‌రావు, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పద్మాజివాడి ఎక్స్‌రోడ్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి